సాక్షి 24|7
శ్రీకాకుళం
మంగళవారం 1-8-2017

నూజివీడని ట్రిపుల్‌ఐటీ!





ట్రిపుల్ ఐటీ తెచ్చేశాం... నూజివీడు నుంచి వచ్చేస్తోంది... ఈ విద్యా సంవత్సరం నుంచి అంతా ఇక్కడే... సిక్కోలు కళకళలాడిపోద్ది! ఇవీ గత ఏడాదిగా అధికారపార్టీ నాయకులు ఊదరగొట్టిన హామీ! దీన్ని నమ్మిన చాలామంది విద్యార్థులే కాదు వారి తల్లిదండ్రులు కూడా ఇప్పుడు దిగాలు చెందుతున్నారు! ఆగస్టు 1వ తేదీ నుంచి శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ నూజివీడు ప్రాంగణం నుంచి సొంత జిల్లాకు వచ్చేస్తుందన్న హామీ తుస్‌మంది! ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న 21వ శతాబ్ది గురుకులం, లీజుకు తీసుకున్న మూతపడిన మిత్రా ఇంజనీరింగ్ కాలేజీ భవనాల్లో నెల క్రితమే హడావుడిగా తలపెట్టిన మరమ్మతులు నేటికీ కొలిక్కిరాలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందనే విమర్శలు వస్తున్నాయి.

సాక్షి ప్రతినిధి–శ్రీకాకుళం: రాష్ట్ర విభజన తర్వాత తద్వారా రాష్ట్రానికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 12 జాతీయ స్థాయి సంస్థలను మంజూరు చేసింది. వాటిలో ఏ ఒక్కటీ జిల్లాకు దక్కలేదు. కంటితుడుపు చర్యగా సీఎం చంద్రబాబు

మిగతా 2లో

పోతురాజుపేటలో

కలకలం

- నలుగురికి డెంగీ లక్షణాలు!
- విష జ్వరాలతో విలవిల్లాడుతున్న జనం
- భయాందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





శ్రీకాకుళంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గేదెల ప్రవీణ్

రాజాం/సంతకవిటి: పోతురాజుపేట..సంతకవిటి మండలంలోని ఈ గ్రామంలో కలకలం రేగింది. నలుగురికి డెంగీ లక్షణాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం కావడమే ఈ పరిస్థితికి కారణం. గత నెలరోజులుగా విషజ్వరాలతో చాలామంది అవస్థపడుతున్నారు. స్థానికంగా చికిత్స పొందుతున్నప్పటికీ జ్వరాలు తగ్గుముఖం పట్టలేదు. దీంతో కొంతమంది శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించారు. అక్కడ చికిత్స పొందుతున్న వారిలో గేదెల ప్రవీణ్, ముల్లు లక్ష్మి, పోతురాజు వెంకటరమణ, పోతురాజు రాములు పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. వీరికి డెంగీ వ్యాధి లక్షణాలు ఉన్నాయనే

మిగతా 2లో

ఆగస్టు..
సంబరాలకు బెస్టు

- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో

మిస్టరీ డెత్

- పొగిరి సమీపంలో గుర్తు తెలియని మృతదేహం

3లో

విజిలెన్స్!



గారలోని డ్రింక్స్ తయారీ కేంద్రంలోని యంత్రాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

- శీతలపానీయల తయారీ కేంద్రాలపై విజిలెన్స్ దాడులు
- శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు తరలింపు
- పక్కా సమాచారంతోనే దాడులు చేశామన్న అధికారులు
- కేసులు నమోదు

గార(శ్రీకాకుళం): ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న శీతల పానీయాల తయారీ కేంద్రంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. వీటి తయారీ కోసం వాడుతున్న పదార్థాల శాంపిళ్లను సేకరించారు. గార మండల కేంద్రంతోపాటు శ్రీకూర్మం పంచాయతీలోని అయ్యవారిపేట గ్రామంలో డ్రింక్స్ తయారీ కేంద్రాలపై సోమవారం అధికారులు దాడులు చేయడంతో అలజడి రేగింది. రీజనల్ విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంట్ అధికారి వి.సురేష్‌బాబు ఆధ్వర్యంలోని అధికారులు రెండు చోట్లా ఏకకాలంలో దాడులు నిర్వహించారు. సోడా మాదిరిగా ఉండే డ్రింక్‌లో వాడే పదార్థాలు, వాటిని ఎక్కడ నుంచి రప్పిస్తున్నారు తదితర వివరాలు నిర్వాహకుల నుంచి అడిగి

మిగతా 2లో

ఊరు క్షేత్రమాయె..
నీరు తీర్థమాయె..!

- శ్రీముఖలింగంలో మహాపుణ్యక్రతువు
- అష్టతీర్థ రాజమహాయోగంలో ప్రారంభమైన బిందుతీర్థ పుణ్యస్నానాలు

8,9లో



విజిలెన్స్!

▶మొదటిపేజీ తరువాయి

తెలుసుకున్నారు. డ్రింక్ శాంపిల్ సేకరించారు. వీటిని హైదరాబాద్‌లోని కేంద్రీయ పరిశోధనా సంస్థ నిర్వహించే ల్యాబ్‌కు పంపించనున్నట్టు అధికారులు తెలిపారు. డ్రింక్స్ తయారీ విధానంపై యంత్రాల ఆపరేటర్లు, యజమానులతో మాట్లాడారు.

పక్కా సమాచారంతోనే దాడులు

విజిలెన్స్ అధికారి సురేష్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రజారోగ్యానికి భంగం కలిగించే పదార్థాలు తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో రెండు చోట్ల ఆహార భద్రతా అధికారులతో కలసి దాడులు చేశామన్నారు. ఈ డ్రింక్‌లో విషపదార్థాలు ఉన్నాయని, ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తాయన్న ప్రాథమిక సాక్ష్యాలున్నాయన్నారు, వీటిలో వాడే ఎసెన్సులో రసాయనాల తీవ్రత ఎక్కువగా ఉందని, వీటిని యజమానులు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేవలం ఈ కేంద్రాల్లో నీరు, గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎసెన్సులో పంచదార ద్రావణం మాత్రమే వినియోగిస్తున్నట్లు తెలిసిందన్నారు. డ్రింక్స్ తయారీ కేంద్రాలపై కేసులు నమోదు చేశామన్నారు. అయితే పరీక్షల అనంతరం నిర్వాహకులపై పూర్తిస్థాయిలో కేసు నమోదు చేయనున్నట్టు పేర్కొన్నారు. రెండు కేంద్రాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు సీఐ చంద్ర, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ ఈశ్వరి, వీఆర్‌వోలు రాంబాబు, అప్పలరాముడు ఉన్నారు.

నూజి'వీడని' ట్రిపుల్‌ఐటీ!

▶మొదటిపేజీ తరువాయి

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీని ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉన్నా దీనికి ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. భూకేటాయింపులు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. దీంతో గత ఏడాది ఫస్ట్ బ్యాచ్ వెయ్యి మంది విద్యార్థులకు నూజివీడు ట్రిపుల్ ఐటీలోనే తరగతులు కొనసాగించారు. ఈ విద్యాసంవత్సరం (2017–18) నుంచి శ్రీకాకుళంలోనే తరగతులు నిర్వహిస్తామని అధికార పార్టీ నాయకులు, మంత్రులు చెబుతూ వచ్చారు. దీంతో జిల్లాకు చెందిన ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇడుపులపాయ, నూజివీడు ట్రిపుల్ ఐటీల్లో సీటు వచ్చినా శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో చేర్పించారు. వెయ్యి మంది బ్యాచ్‌లో జిల్లా నుంచి 360 మంది ఉంటే, మిగతా జిల్లాలకు చెందినవారు 640 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. మరో విశేషమేమిటంటే జిల్లాకు చెందినవారిలో సగానికిపైగా బాలికలే ఉన్నారు.

ఆది నుంచి నిర్లక్ష్యమే..

ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ఇప్పటికే రెండు బ్యాచ్‌ల్లో రెండు వేల మంది విద్యార్థులయ్యారు. వారితో పాటు తదుపరి వరుస నాలుగు విద్యా సంవత్సరాల్లోనూ ఏటా వెయ్యి మంది చొప్పున శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందుతారు. అంటే ఇప్పుడున్న రెండు వేల మందితోపాటు మరో నాలుగేళ్లలో వచ్చే నాలుగు వేల మందితో కలిపితే మొత్తం ఆరు వేల మందికి తరగతులు, వసతి కల్పించేలా భవనాలు, ఇతరత్రా అవసరాలకు భూమి ఉండాలి. కానీ కేటాయింపుల విషయంలో మాత్రం సరైన కసరత్తు

ట్రిపుల్ ఐటీ బాలికల కోసం కేటాయించిన గురుకులం భవనాలు



జరగలేదనే విమర్శలు ఉన్నాయి. తొలుత 340 ఎకరాలు కేటాయిస్తున్నట్లు చంద్రబాబు ప్రభుత్వం గత ఏడాది ప్రకటించింది. కొద్ది రోజులకే ఆ ఉత్తర్వులను రద్దు చేసింది. ఇటీవల మళ్లీ 200 ఎకరాలు కేటాయిస్తూ జీవో జారీ చేసింది.

కొలిక్కిరాని భూబదలాయింపు

ఎచ్చెర్ల మండలం ఎస్‌ఎం పురం పంచాయతీ పరిధిలోనే 200 ఎకరాల స్వాధీనం చేసుకోవాలని శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్‌ను ఆదేశిస్తూ రెవెన్యూ శాఖ జూలై 5వ తేదీన ఆదేశాలు జారీ చేసింది. 21వ శతాబ్ది గురుకులం భవనాలు, భూమి 43 ఎకరాలతో పాటు పక్కన కొండపైనున్న సుమారు 85 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. మిగిలిన 72 ఎకరాల సర్దుబాటు కోసం సమీపంలో రాజీవ్ స్వగృహ ప్రాజెక్టుకు చెందిన 49.66 ఎకరాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయానికి చెందిన 22.42 ఎకరాలను ప్రభుత్వం తీసుకొంటున్నట్లు పేర్కొంది. జూలై 12వ తేదీన స్వాధీన పత్రం అందజేసినా ఇప్పటికీ భూమి బదలాయింపు మాత్రం జరగలేదు.

కొనసాగుతున్న మరమ్మతులు

ఆగస్టు 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభిస్తామని చెప్పి దాదాపు రూ.కోటి నిధులతో మరమ్మతులు ప్రారంభించారు. వాస్తవానికి ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలోనే విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి వసతి ఉండాలి. కానీ 21వ శతాబ్ది గురుకులంలో కేవలం 576 మందికి వసతి, 640 మందికి తరగతులు నిర్వహించడానికే వీలవుతుంది. ఈ రెండు బ్యాచ్‌ల విద్యార్థులు, సిబ్బందికి కలిపి సుమారు 2,100 మందికి వసతి ఒకే చోట ఏర్పాటు కుదరదని తేలిపోయింది. దీంతో 21వ శతాబ్ది గురుకులం భవనాలను పూర్తిగా బాలికల కోసం కేటాయించారు. బాలుర కోసం ఎచ్చెర్ల శివారు చినరావుపల్లిలో మూతపడిన మిత్రా ఇంజనీరింగ్ కాలేజీ భవనాన్ని లీజుకు తీసుకున్నారు. ఈ కాలేజీని నిర్వహించలేక యాజమాన్యం మూతవేయడంతో రెండు మూడేళ్లుగా భవనాలు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు గురుకులం భవనాల్లో హుటాహుటిన మరమ్మతులు ప్రారంభించారు. కానీ ఇంకా కొలిక్కిరాలేదు. మరుగుదొడ్ల నిర్మాణ పనులు మూత దశలో ఉన్నాయి. స్టీమ్ వంట పరికరాలకు మరమ్మతులు ఇంకా ప్రారంభించనేలేదు. దీంతో సోమవారం నుంచి ప్రారంభం కావాల్సిన తరగతులను యథావిధిగా నూజివీడు ట్రిపుల్ ఐటీలోనే కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు.



గురుకులం భవనాల వద్ద మరుగుదొడ్డి నిర్మాణ పనులు

అప్పులే ఆధారం

ట్రిపుల్ ఐటీని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపుదిద్దాలంటే కనీసం రూ.850 కోట్లు అవసరమని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. భవనాల వరకూ కొంత వెసులుబాటు ఉన్నా వసతుల కల్పన, భూమి చదును తదితర పనులకు తొలి దశలో రూ.250 కోట్లు అవసరమవుతాయని నివేదించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.కోటి మాత్రమే కేటాయించింది. అదీ నూజివీడు ట్రిపుల్‌ఐటీ నిధుల నుంచి అప్పు తెచ్చుకోవాల్సిందే. తర్వాత ఇంకా అవసరమైతే అక్కడి నుంచే తెచ్చుకోవాలి. అంతేతప్ప ఇడుపులపాయ, నూజివీడు ట్రిపుల్ ఐటీల తరహాలో ప్రత్యేక నిధిని మాత్రం ఏర్పాటు చేయలేదు. మరోవైపు శ్రీకాకుళంలోనే తరగతులు నిర్వహించాలని చెప్పి 78 మంది అధ్యాపకులను నియమించారు. కానీ 60 మంది మాత్రమే విధుల్లో చేరారు. వారు కూడా అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది.

వసతులు పూర్తయ్యాక మార్పు చేస్తాం

21వ శతాబ్ది గురుకులం, మిత్రా కాలేజీ భవనాల్లో ఇంకా వసతుల కల్పన పనులు కొనసాగుతున్నాయి. అవి పూర్తయ్యాక నూజివీడు నుంచి ఇక్కడకు తరలిస్తాం. విద్యార్థులకు సమాచారం ఇస్తాం. ప్రస్తుతానికి తప్పని పరిస్థితుల్లో నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలోనే తరగతులు ప్రారంభించాం.

– ప్రొఫెసర్ పి.అప్పలనాయుడు, డైరెక్టర్, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ

పోతురాజుపేటలో కలకలం!

▶మొదటిపేజీ తరువాయి

అనుమానంతో అక్కడి వైద్యులు వీరిని విశాఖపట్నం కేజీహెచ్‌కు రిఫర్ చేసినట్టు పోతురాజుపేట గ్రామానికి చెందిన పోతురాజు దామోదరరావు 'సాక్షి'కి తెలిపారు. వీరిలో పోతురాజు రాము అనే వ్యక్తి ఇదివరకే కేజీహెచ్‌కు చేరుకోగా అక్కడ వైద్యసేవలు అందిస్తున్నారని, డెంగీ అనుమానిత వ్యాధికి సంబంధించిన వైద్యపరీక్షలు చేశారని, రిపోర్టు రాలేదని దామోదరరావు తండ్రి తవిటినాయుడు తెలిపారు.

మంచంపట్టిన జనం

గ్రామానికి చెందిన చాలామంది జ్వరాలతో మంచం పట్టారు. యలకల రాజేష్, పోతురాజు భాను, అంబళ్ల నవీన్, జవ్వాది గోవిందమ్మ, గార నాగమణి, పోతురాజు తవిటినాయుడు, పోతురాజు ద్రాక్ష, ముల్లు లక్ష్మి, పోతురాజు రాజేష్ తదితరులు మలేరియా, టైపాయిడ్, జ్వరాలతో బాధపడుతున్నారు. ముఖాలు పెద్దవిగా మారడం, తలనొప్పి, కాళ్లపీకులు ఎక్కువగా ఉంటున్నాయని జ్వరపీడితులు చెబుతున్నారు. ఇంట్లో ఒకరికి జ్వరం వస్తే ఇంటిల్లపాదికి వ్యాప్తిచెందుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వైద్యశిబిరాలు నిర్వహించినప్పటికీ తగ్గుముఖం పట్టకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నామని బాధితులు వాపోయారు.



విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వెంకటరమణ



జ్వరంతో బాధపడుతున్న చైతన్య

క్షీణించిన పారిశుద్ధ్యం!

గ్రామంలో పారిశుద్ధ్యం క్షీణించింది. మురుగునిల్వలు పేరుకుపోయాయి. ఎక్కడికక్కడే పెంటకుప్పలు, చెత్త అధికమవ్వడంతో పాటు వర్షపునీరు, వాడుక నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాల పక్కన కూడా ఇదే పరిస్థితి. దీంతో విద్యార్థులు చాలా మంది జ్వరం బారిన పడ్డారు.



ఈ చిన్నారికి కూడా విష జ్వరమే



జ్వరపీడితుడు భాను

జ్వరాలు వాస్తవమే

పోతురాజుపేట గ్రామంలో జ్వరాలు ప్రబలిన విషయం వాస్తవమేనని మండాకురిటి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఆకిరి భార్గవ చెప్పారు. పోతురాజుపేట గ్రామంలో ప్రబలిన జ్వరాలపై సాక్షి సంప్రదించగా గ్రామంలో జ్వరాలు ఉన్నాయని, మలేరియా, టైపాయిడ్ జ్వరాలు ప్రభావం ఉందన్నారు. సిబ్బంది ద్వారా వైద్యతనిఖీలు చేయిస్తున్నామన్నారు. డెంగీ వ్యాధి ప్రభావం లేదని, శ్రీకాకుళం రిమ్స్‌లో డెంగీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లిన జ్వరపీడితుల వివరాలు సేకరిస్తున్నామని, డెంగీ వ్యాధి నిర్ధారణ జరిగితే తమకు వెంటనే సమాచారం వస్తోందని అన్నారు. ప్రస్తుతం గ్రామంలో కలుషిత వాతావరణం ఉందన్నారు.

- పొగిరి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం
- వీఆర్‌ఓ సమాచారంతో పోలీసుల రంగప్రవేశం
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు
- హత్య చేసి పడేసి ఉంటారని అనుమానం

మిస్టరీ డెత్


అనుమానాస్పద స్థితిలో ఉన్న మృతదేహం


పొలాల్లో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

రాజాం సిటీ:

రాజాం మండల పరిధి పొగిరి గ్రామ సమీపంలో శ్రీకాకుళం వెళ్లే ప్రధాన రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని సోమవారం పోలీసులు గుర్తించారు. పొగిరి వీఆర్వో లక్ష్మీనారాయణ ఇచ్చిన సమాచారం మేరకు రాజాం పట్టణ సీఐ ఎస్.శంకరరావుతోపాటు ఎస్సై మధుసూధనరావు, సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లారు. రాజాం – పొగిరి గ్రామాల మధ్య హరిబాబు సైకిల్ తయారీ ఫ్యాక్టరీ వెనుకభాగాన టేకి తోటలో ఈ మృతదేహాన్ని గుర్తించి వివరాలు సేకరించారు. మృతుని వయసు 25 నుంచి 30 ఏళ్ల మధ్యన ఉంటుందని, నలుపు ఛాయతో బక్కపల్చగా ఉన్నాడని, జీన్ ఫ్యాంట్, డార్క్‌బ్లూ షర్ట్ ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. జీన్‌ఫ్యాంట్‌పై ఎస్‌సీఐఎస్‌ఎస్‌ఓఆర్‌ఎస్ పేరు ఉన్నట్లు తెలిపారు. ఆదివారం రాత్రి 1 గంట సమయంలో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు భావిస్తున్నారు. ఎవరితోనో కలసి వచ్చి ఉంటాడని, హత్యకు గురై ఉంటాడని తెలిపారు. అయితే సంఘటనా స్థలం వద్ద మృతునికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. సీఐ సూచనలతో ఎస్సై మధుసూధనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాయంత్రం వరకు

ప్రస్తుతం పొలం పనులు ముమ్మరంగా ఉండడంతో రాజాం – పొగిరి మధ్య నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుంటారు. ప్రధాన రహదారికి కొద్దిదూరంలోనే మృతదేహం లభించింది. మృతుడు కూడా ఆదివారం అర్ధరాత్రి సమయంలో మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఆ సమయంలో చనిపోయిన వ్యక్తి వివరాలు సోమవారం సాయంత్రం వరకు ఎవరికీ తెలియకపోవడం అనుమానాస్పదంగానే ఉంది. మృతుని కాలు బురదలో కూరుకున్నట్లుగా కనిపిస్తోంది. దీన్ని బట్టి చూస్తే మృతుడు ఆదివారం సాయంత్రం వర్షం పడిన సమయానికి ముందే ఆ ప్రాంతంలో ఉండి ఉంటాడని భావిస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం


కనిపించకుండా పోయిన లోలుగు బ్రహ్మాం

పొందూరు: మండలంలోని లోలుగు గ్రామానికి చెందిన లోలుగు బ్రహ్మాం అనే వ్యక్తి వారం రోజులుగా కనిపించడం లేదు. ఈనెల 24న లోలుగు నుంచి పొందూరు వచ్చిన తన భర్త తిరిగి ఇంటికి రాలేదని భార్య ఈశ్వరమ్మ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్‌ఐ బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లుట్ట శ్రీను, లోలుగు బ్రహ్మాంలు కొబ్బరి బొండాం వ్యాపారం చేస్తున్నారు. శ్రీను రూ. 6వేలును బ్రహ్మాంకి ఇవ్వాల్సి ఉంది. ఆ డబ్బులు తీసుకొనేందుకు బ్రహ్మాం పొందూరుకు వచ్చి కనిపించటం లేదు. ఇదే కేసులో మరో వ్యక్తిని కూడా విచారించినట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


మృతి చెందిన జుజారి

హిరమండలం: మండలంలోని భగీరథిపురం గ్రామం సమీపంలో ఆదివారం రాత్రి బైక్ ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో ఇద్దరు గాయపడ్డారని ఏఎస్‌ఐ ఏపీ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. మండలంలోని గొడియాపాడు గ్రామానికి చెందిన ఊయక జుజారి ఆయన కుమారుడు సురేష్‌లు ఆదివారం రాత్రి సమయంలో మండల కేంద్రంలో పనులు పూర్తి చేసుకొని బైక్‌పై గ్రామానికి బయల్దేరారు. మార్గ మధ్యంలో అదే గ్రామానికి చెందిన ఆరిక కృష్ణారావును కూడా బైక్ ఎక్కించుకున్నారు. ఊరికి చేరుకుంటున్న సమయంలో భగీరథిపురం నుంచి వ్యవసాయ పనులు చేసుకుంటూ దమ్ము పరికరాలతో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ వీరి బైక్‌ను ఢీకొంది. దీంతో జుజారి(60) తీవ్రంగా గాయపడి మృతి చెందారు. ఆరిక కృష్ణారావు తలకు బలమైన గాయమైంది. సురేష్ కాలికి గాయమైంది. ప్రమాదం రాత్రి జరగడం, ఆ సమయంలో వాన పడుతుండడంతో ప్రమాద తీవ్రత పెరిగినట్లు భావిస్తున్నారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వీరిని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. కృష్ణారావు పరిస్థితి విషమించడంతో ఆయనను జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఏటీఎం కార్డు తారుమారు చేసి నగదు విత్‌డ్రా

- బాధితురాలు టీచర్

మందస: కొందరు దుండగులు ఏటీఎం కార్డులను మార్చి అమాయకులను ఏమారుస్తున్నారు. తాజాగా మందస పట్టణానికి చెందిన ఓ ఉపాధ్యాయురాలు ఇలాగే మోసానికి గురయ్యారు. సుమారు రూ.1.30లక్షలు తన ఖాతా నుంచి విత్‌డ్రా అయినట్టు తెలియడంతో ఆమె లబోదిబోమంటున్నారు. మందస పట్టణంలో నివాసముంటున్న ఎస్.కోటేశ్వరి అనే ఉపాధ్యాయురాలు స్థానిక ఎస్‌పీఎస్‌ఎం పాఠశాలలో పని చేస్తున్నారు. ఈ నెల 13న నగదు విత్‌డ్రా చేయడానికి తన భర్త శ్రీనుతో కలిసి మందస ఎస్‌బీఐ ఏటీఎంనకు వెళ్లారు. అక్కడే ఉన్న గుర్తు తెలియని వ్యక్తి తాను డబ్బు డ్రా చేస్తానని చెప్పి కార్డు తీసుకుని, పిన్ నంబర్ అడిగారు. ఉపాధ్యాయురాలు కూడా అమాయకంగా నంబర్ చెప్పేశారు. దీంతో అక్కడ రూ.12వేలు విత్‌డ్రా చేసి ఇచ్చాడు. డబ్బును తీసే క్రమంలో ఏటీఎం కార్డును మార్చేశాడు. ఈ విషయం తెలియని కోటేశ్వరి అతను ఇచ్చిన కార్డు తన వద్దే ఉంచుకున్నారు. మళ్లీ శనివారం డబ్బులు తీయడానికి ప్రయత్నించగా కార్డు పని చేయలేదు. దీంతో ఆమె నివ్వెరబోయారు. భర్త ఒడిశాలో ఉండడంతో సోమవారం ఆయన వద్దకు వెళ్లి, వివరాలను చెప్పడంతో తాను నగదును తీయలేదని, ఏటీఎం కార్డు చూడడంతో దానిపై భగవాన్‌పండా అని ఉండడంతో మోసపోయామని భార్యాభర్తలు గుర్తించారు. కోటేశ్వరి ఈ వ్యవహారాన్ని మందస బ్యాంక్ మేనేజర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తానని ఆమె విలేకరులకు చెప్పారు.

తప్పుడు పత్రాలపై విచారణకు డిమాండ్

శ్రీకాకుళం: ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్‌లో నకిలీ ధ్రువపత్రాలు సమర్పించిన వారిపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని యూటీఎఫ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ కేంద్రం వద్ద నిరసన తెలిపారు. తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించినా, దాని వెరిఫికేషన్‌లో విఫలమయ్యారని విమర్శించారు. తప్పుడు ధ్రువపత్రాలను త్వరితగతిన పరిశీలించి వారు కోరిన ఖాళీలను తదుపరి ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పుడు ఇచ్చిన సీనియారిటీ జాబితాలోను తప్పులు ఉన్నాయని, ఒక్కో మండల విద్యాశాఖాధికారి ఒక్కో విధంగా వ్యవహరించారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్ర, ఎస్. కిషోర్‌కుమార్, పి. అప్పారావు, హెచ్. అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో బదిలీ ఉత్తర్వులు

శ్రీకాకుళం: సీఎస్‌ఈ వెబ్‌సైట్‌లో టీచర్ కార్నర్‌లో బదిలీ ఉత్తర్వులు పొందుపరచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేర బదిలీ అయిన సంబంధిత ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు ఆ ఉత్తర్వులను డౌన్‌లోడ్ చేసుకుని వాటిని ఎంఈఓలు/హెచ్‌ఎం(గ్రేడ్–2)ల వద్ద సమర్పించాలని తెలిపారు. వారి నుంచి రిలీవ్ ఉత్తర్వులు తీసుకొని మరుసటి రోజు విధిగా బదిలీ అయిన పాఠశాలలో జాయిన్ కావాలని ఆదేశించారు. అలాగే పైన తెలిపిన ఉపాధ్యాయులను ప్రభుత్వ ఉత్తర్వులు నంబర్ 32 తేది 04–06–2017 రూలు 20 (1) ఎ టు (ఎఫ్), 2 నందు పొందు పరచిన సూచనలు మేర ప్రతి పాఠశాలలో 50 శాతం రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉండేటట్లు చూసుకుని రిలీవ్ చేయాలని సంబంధిత ఎంఈఓలు/హెచ్‌ఎం(గ్రేడ్–2)లకు తెలిపారు. కొత్త పాఠశాలలో చేరిన తేదీలను సంబంధిత తనిఖీ అధికారులకు, జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీకాకుళం వారికి తెలియజేయాలని పేర్కొన్నారు.

పిడుగుపాటుకు రైతు బలి




సంఘటనా స్థలంలో రోదిస్తున్న మృతుని భార్య, బంధువులు (ఇన్‌సెట్లో) మృతుడు లండ ముఖలింగం

నందిగాం: పిడుగు పాటు మరో రైతు కుటుంబంలో విషాదం నింపింది. ఆదివారం నాటి దుర్ఘటనను మర్చిపోక ముందే సోమవారం మరో వ్యక్తిని బలి తీసుకుంది. నందిగాం మండలం శివరాంపురం గ్రామానికి చెందిన లండ ముఖలింగం(58) సోమవారం పిడుగు పాటుకు బలయ్యారు. ఆయన సోమవారం ఉదయం తన పొలంలో దమ్ము చేసి తోటి వారితో 3 గంటల వరకు నారు తీశారు. అయితే మధ్యాహ్నం కురిసిన వర్షానికి గ్రామానికి దిగువ వైపు టెక్కలి మండలం బూరగాం రెవెన్యూ పరిధిలో ఉన్న తన పొలంలో దమ్ము చేయడానికి సరిపడా నీరు ఉందో లేదో చూడడానికి వెళ్లి తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా ఆయనపై పిడుగు పడింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడికి సమీపంలో పొలం పనులు చేస్తున్న వారు కూడా పిడుగుపాటుకు ఇబ్బంది పడ్డారు. అనంతరం తేరుకున్న వారు పొలం చూడడానికి వచ్చిన ముఖలింగం కనిపించకపోయేసరికి చుట్టు పక్కల వెతికారు. ఓ చోట చెవుల వెంట రక్తం కారుతూ చనిపోయిన ముఖలింగాన్ని చూసి షాకయ్యారు. వెంటనే గ్రామస్తులకు విషయం తెలియజేసి రెవెన్యూ, పోలీస్ వారికి సమాచారం అందించారు. మృతునికి భార్య ఎర్రమ్మ, కుమారుడు గోవిందరావు, మానసిక వికలాంగురాలైన కుమార్తె వీరమ్మ ఉన్నారు. మృతుడు ముఖలింగం 1995 నుంచి నేటి వరకు గ్రామ పంచాయతీ వార్డు మెంబరుగా కొనసాగుతున్నాడు. టెక్కలి ఎస్‌ఐ సర్వేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చని పొలాల్లో బైపాస్ నిర్మాణమా?


తహసీల్దార్‌ను, సర్వే బృందాన్ని అడ్డుకుంటున్న రైతులు

లావేరు: ఏడాదికి మూడు పంటలు పండుతున్న పచ్చని పొలాల్లో బైపాస్ నిర్మాణం ఎలా చేపడతారని రెవెన్యూ అధికారులను రైతులు ప్రశ్నించారు. బైపాస్ నిర్మాణం కోసం తమ భూముల్లో ఎంజాయ్‌మెంటు సర్వే చేయవద్దంటూ లావేరు, రణస్థలం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన రైతులు సోమవారం సర్వే చేయడానికి వచ్చిన బృందాన్ని అడ్డుకున్నారు.


రణస్థలం తహసీల్దార్ కె.శ్రీరాములు, ఎస్‌ఐ సత్యనారాయణ, ఆర్‌ఐ మూర్తి, వీఆర్‌ఓ స్వామినాయుడుతో పాటు సర్వే బృందం రావివలస గ్రా మం వద్ద ఉన్న భూముల వద్దకు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న లావేరు మండలంలోని రావివలస, రణస్థలం మండలంలోని బావరాజుపాలెం, రావాడ, పైడిపేట, రణస్థలం గ్రామాలకు చెందిన రైతులు తోలాపి లక్ష్మణరావు, లంక ప్రభాకర్, పైడి అప్పడుదొర, దేశెట్టి తిరుపతిరావు, తలే వెంకటరావు, నేతల కృష్ణ, తలే రాముడు, తలే కమల్‌రాజు, ఎం.లక్ష్మ ణరావు తదితరులు బైపాస్ నిర్మాణానికి తమ భూముల్లో ఎంజాయ్‌మెంటు సర్వే చేయవద్దని తహసీల్దార్, సర్వే బృందాన్ని అడ్డుకున్నారు.

గత సర్వే ప్రకారం బైపాస్ నిర్మాణం చేపట్టాలని, లేకపోతే హైవేపై ఫ్లై ఓవర్ నిర్మాణం చేపడితే ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. జీవనాధారమైన భూముల్లో బైపాస్ ని ర్మాణానికి ఒప్పుకోబోమన్నారు. ఎంత నచ్చజెప్పినా రైతులు వినకపోవడంతో తహసీల్దార్, సర్వే సిబ్బంది సర్వే చేయకుండా వెళ్లిపోయారు.

భవిష్యం

మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.



మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణఒత్తిడులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

టైం టేబుల్

శ్రీకాకుళంరోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్‌లో రైళ్ల రాకపోకల వివరాలు

శ్రీకాకుళం రోడ్ నుంచి విశాఖ(అప్ లైన్) వైపు వెళ్లు రైళ్ల వివరాలు

ట్రైయిన్ నం.	ట్రైయిన్ పేరు	స్టేషన్	రాక	పోక
18447	హిరాఖాండ్	భువనేశ్వర్–కొరాపుట్	1.02	1.04
18645	ఈస్ట్‌కోస్ట్	హౌరా–హైదరాబాద్	1.20	1.22
78533	డిఎంయూ పాసింజర్	పలాస–విశాఖ	6.20	06.25
12863	యశ్వంతపూర్	హౌరా–యశ్వంత్‌పూర్	8.13	8.15
58525	పాసింజర్	పలాస–విశాఖ	10.25	10.30
18463	ప్రశాంతి	భువనేశ్వర్–బెంగళూరు	10.25	10.27
12839	మెయిల్	హౌరా–చెన్నై	11.35	11.37
18411	ఇంటర్ సిటీ	భువనేశ్వర్–విశాఖ	12.32	12.34
17015	విశాఖ ఎక్స్‌ప్రెస్	భువనేశ్వర్–సికింద్రాబాద్	13.38	13.40
67293	ఈఎంయూ పాసింజర్	పలాస–విశాఖ	14.00	14.05
58505	గుణుపూర్ పాసింజర్	గుణుపూర్–విశాఖ	18.15	18.20
12703	ఫలక్‌నుమా	హౌరా–సికింద్రాబాద్	19.00	19.02
17479	జనత	పూరి–తిరుపతి	19.40	19.45
11020	కోణార్క్	భువనేశ్వర్–ముంబాయి	20.10	20.12

శ్రీకాకుళం రోడ్ నుంచి పలాస(డౌన్‌లైన్) వైపు వెళ్లు రైళ్ల వివరాలు

18448	హిరాఖండ్	కోరాపుట్–భువనేశ్వర్	1.50	1.52
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్–హౌరా	1.55	1.57
12704	ఫలక్‌నుమా	సికింద్రాబాద్–హౌరా	5.45	5.47
17480	జనతా	తిరుపతి–పూరి	7.32	7.37
58506	గుణుపూర్	విశాఖ–గుణుపూర్	9.20	9.25
17016	విశాఖ	సికింద్రాబాద్–భువనేశ్వర్	9.42	9.45
67294	ఈఎంయూ పాసింజర్	విశాఖ–పలాస	10.30	10.35
58526	పాసింజర్	విశాఖ–పలాస	14.35	14.40
12840	మెయిల్	చెన్నై–హౌరా	15.18	15.20
18464	ప్రశాంతి	బెంగళూరు–భువనేశ్వర్	15.48	15.50
18412	ఇంటర్‌సిటీ	విశాఖ–భువనేశ్వర్	17.30	17.35
12864	యశ్వంత్‌పూర్	యర్నాకులం–హౌరా	18.05	18.07
78534	డీఎంయూపాసింజర్	విశాఖ–పలాస	21.15	21.20
11019	కోణార్క్	ముంబాయి–భువనేశ్వర్	23.13	23.15

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం వేచి ఉండే భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:


ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

ఆర్జిత సేవల వివరాలు:

సహస్ర దీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ :
అష్టదళ పాదపద్మారాధన

ఆదిత్యుని సమాచారం




- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి మంగళవారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం ఉషః కాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాదం పంపిణీ. ● 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సూర్యనమస్కారాల సేవ.
- 8:30 నుంచి 11 గంటల వరకు అష్టోత్తర, శతనామ పూజలు. ● స్వామివారి పంచాయతన దేవతలైన ఆంజనేయస్వామికి సింధూర సేవ, తోమాల సేవ, క్షీరాభిషేకం.
- నాగమిధునుడు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు. ● మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం. ● 12:30 గంటలకు మహారాజభోగం. ● 2 నుంచి 3:30 గంటల వరకు స్వామివారి పవళింపుసేవ.
- సాయంత్రం 6 గంటలకు మంత్ర పుష్పం, మహాహారతి.
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.

శ్రీముఖలింగం సమాచారం




- శ్రీముఖలింగేశ్వరునికి అష్టతీర్థ రాజమహాయోగ సందర్భంగా మంగళవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం ● గయాతీర్థంలో పుణ్యస్నానాలు ప్రారంభం ● అనంతరం విష్ణు పాదాలు దర్శనం
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం. ● 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం,మంత్రపుష్పం. ● సాయంత్రం గయాతీర్థానికి హారతి ● అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన ● ఉదయం 7 నుంచి దర్శనాలుప్రారంభం ● ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం(దర్శనాలు నిలుపుదల) ● మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు ● మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం● మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు ● రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన ● రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు **గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాల యంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గు రువారం జరిగే స్వర్ణపుష్పార్చ నకు భక్తులు రూ. 1,116 టికె ట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	29,200–00
బంగారం(22సి. 10గ్రా.)	27,300–00
వెండి (కిలో)	39,900–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 318.00
విజయనగరం	రూ. 322.00
శ్రీకాకుళం	రూ. 322.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 71	₹97	₹ 117

శ్రీకాకుళం వాతావరణం

గరిష్ఠం	కనిష్ఠం
35.1 °	25.5 °



నేడు : ఉదయం అనుకూలంగా ఉంటుంది. వర్షం పడుతుంది. మధ్యాహ్నం పొడిగా ఉంటుంది. సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్ఠం 33 డి. కనిష్ఠం: 23డి.



రేపు : ఉదయం వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్ఠం: 34డి. కనిష్ఠం: 26డి.



బుధవారం: ఉదయం అనుకూలంగా ఉండవచ్చు. మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్ఠం : 31డి. కనిష్ఠం : 25డి.

బుల్లితెర

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.12.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య




స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో



మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్

వ్యాక్సినేషన్‌కు అంతా సిద్ధం

పాతశ్రీకాకుళం: చిన్నారుల్లో వచ్చే రుబెల్లా, మీజిల్స్ నివారణకు రాష్ట్రవ్యాప్తంగా చిన్నారులకు టీకా ఇచ్చే కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే దీనిపై మండల వ్యాప్తంగా అవగాహన సమావేశాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉద్యోగులకు కూడా టీకా ప్రాధాన్యతను వివరించారు. మండలంలోని 9 హైస్కూల్స్, 45 ఎలిమెంటరీ స్కూల్స్, 19 యూపీ స్కూల్స్, 24 ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న 12 వేల మంది విద్యార్థులకు ఈ టీకాలు వేయనున్నారు. తొమ్మిది నెలలు నిండిన చిన్నారుల నుంచి 15ఏళ్ల వయసు కలిగిన వారికి రుబెల్లా, మీజిల్స్ టీకాలు వేస్తారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేయడానికి సన్నాహాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇంటింటికీ తిరిగి పిల్లలను గుర్తించి వారికి వ్యాక్సిన్ వేయనున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ

గార: చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణకు వేయనున్న వ్యాక్సిన్లపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమవారం కళింగపట్నం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది గ్రామంలో బ్యానర్ పట్టుకొని ర్యాలీ చేపట్టారు.

ఈ సందర్భంగా పలు కూడళ్ల వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డి. వెంకటరావు మాట్లాడుతూ 9 నెలల నిండిన వారితో పాటు 15 ఏళ్ల లోపు వయస్సుగల చిన్నారులకు ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా వేస్తామన్నా రు. కార్యక్రమానికి అంతా సహకరిం చాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


గార: ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

'ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి'

శ్రీకాకుళం సిటీ: ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని పలు హైస్కూళ్లలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్‌టీఆర్ మున్సిపల్ హైస్కూల్, ఏడురోడ్ల జంక్షన్, మున్సిపల్ ఎలిమెంట్రీ స్కూల్ (ఏనుగుల మహల్ స్కూల్, చంపా గల్లివీది), అఫీషియల్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం, జూనియర్ రెడ్‌క్రాస్‌లో విద్యార్థుల సభ్యత్వ న మోదు వంటి కార్యక్రమాలను కూడా చేపట్టారు.

కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు, ఎన్‌టీఆర్ ఎంహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కాశిన వెంకటేశ్వరరావు, అధ్యాపక బృందం సీహెచ్ దేవదత్తానంద్, డి.హేమానంద్, పి.ఉమాదేవి, పి.రాజు, ఏనుగుల మహల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కేఎన్ గుప్తా, పీవీజే సోమరాజు, కె.చిన్నమ్మడు, ప్రభుత్వ ఎంహెచ్ స్కూల్ (అఫీషియల్ కాలనీ) ప్రధానోపాధ్యాయులు జి.రాజేంద్రప్రసాద్, అధ్యాపక బృందం ఎం.శ్రీనివాసరావు, జి.లీలామోహన్, డి.వేణుగోపాలరావు, పీవీ జనార్ధనరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది కే.శాంతారావు, సీహెచ్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లికి డాక్టరేట్

శ్రీకాకుళం: ఆంధ్ర విశ్వ కళాపరిషత్ 83, 84వ ఉమ్మడి స్నాతకోత్సవంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు డి. పైడితల్లి పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. బాబూరావు తెలిపారు. 'శ్రీకాకుళం జిల్లాలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లబ్ధిదారుల ఆర్థిక, జీవన పరిస్థితులు' అనే అంశంపై ఆచార్య మోపిదేవి సుందరరావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. బాబూరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పైడితల్లిని అభినందించారు.

బాధితులకు మందుల పంపిణీ


బాధితులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ: నగరంలో బోడేమ్మ కోవెల సమీపంలో నివాసం ఉంటున్న తల్లి, కుమారుడికి లాసా ఫౌండేషన్ సంస్థ సోమవారం మందుల పంపిణీ చేసింది. శంబాన దాక్షాయిని బోన్ క్యాన్సర్‌తోనూ, ఆమె కుమారుడు ప్రసాదరావు మూర్ఛ వ్యాధితో బాధ పడుతున్నారు. లాసా ఫౌండేషన్ అధ్యక్షులు భరద్వాజ్ ఆదేశాల మేరకు వాలంటీర్లు జి.మోహన్, పి.రామారావులు బాధితులకు మందులను పంపిణీ చేశారు.

బీసీ హాస్టల్ మరమ్మతులకు రూ.10 లక్షలు మంజూరు

గార: మండల కేంద్రంలోని బీసీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కిటికీలు పాడవ్వడం, విద్యార్థులు కష్టాలు పడటంపై స్పందించిన అధికారులు మరమ్మతులకు రూ. 10 లక్షలు మంజూరు చేశారు. గత నెల 21వ తేదీన 'హాస్టల్... కష్టాల్' కథనంలో భాగంగా 'వర్షమైనా... చలైనా కష్టాలు కామనే' అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమయ్యింది. దీనికి స్పందించిన జిల్లా బీసీ సంక్షేమాధికారి శ్రీదేవి హాస్టల్‌లోని కిటికీల మరమ్మతులతో పాటు పలు పనుల కోసం రూ. 10 లక్షలు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులు

కొర్లాం(గార): కొర్లాం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం పారిశుద్ధ్య పనులు జరిగాయి. ఈ సందర్భంగా కాలువుల్లోని మురుగునీటిని బయటకు తొలగించారు. మంచినీటి వనరుల వద్ద క్లోరినేషన్ జరిపారు. పనులను సర్పంచ్, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, పంచాయితీ కార్యదర్శి జ్యోతి పరిశీలించారు.

'పంట సంజీవని లక్ష్యాలు పూర్తి చేయాలి'

గార: మండలంలో పంట సంజీవని లక్ష్యాలు పూర్తిచేయాలని ఎంపీడీవో పక్కి కాంతారావు అన్నారు. సోమవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీపై సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండలంలో 500 సంజీవని చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 167 మాత్రమే తవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా 100 రోజుల పనిదినాల సంఖ్య ఇంకా పెంచాలని తెలిపారు. ఇప్పటివరకు 1500 కుటుంబాలు మాత్రమే 100 రోజుల పని పూర్తి చేశాయన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలు, వాటి స్టేజ్‌లపై నివేదికలు తయారుచేయాలన్నారు. ఆయనతో పాటు ఏపీవో సీహెచ్ నారాయణరావు, నారంనాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపీఓ నారాయణరావు

రాష్ట్రస్థాయి తైక్వాండో విజేత 'గిడుతూరి'

శ్రీకాకుళం: ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక పీఎస్ఎన్ఎం హైస్కూల్ విద్యార్థి గిడుతూరి యశ్వంత్‌కుమార్ పాల్గొని తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నాడు. రాష్ట్రస్థాయి విజేతగా నిలిచి పాఠశాల పేరు ప్రఖ్యాతలు ఇనుమడింపజేసిన యశ్వంత్‌కుమార్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదాశివుని శంకరరావు, ఉపాధ్యాయులు సీహెచ్‌వీ రాధాకృష్ణవేణి, పి. జీవరత్నం, డి. లక్ష్మి, పి. రమణకుమారి, సీహెచ్‌బీ శతపతి, టి. శ్రీపూర్ణిమ, విజయలక్ష్మి, ఇ.గౌరి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు పైడి భాగ్యలక్ష్మి, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.


యశ్వంత్ కుమార్‌ను అభినందిస్తున్న దృశ్యం

రోగులకు మందుల పంపిణీ


రోగులకు మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం సిటీ: స్థానిక లెప్రసీ కాలనీలో బాధితులకు చంద్రజా కల్చరల్స్, చారిటీస్ ఆర్గనైజేష్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరీ చంద్రజ సోమవారం వికలాంగులకు మందులు పంపిణీ చేశారు. లక్ష్మీ వాడపల్లి సంస్మరణార్థం గత 15 ఏళ్లుగా తమ సంస్థ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు.

'బీమా పథకాన్ని వినియోగించుకోండి'

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం అందించే చంద్రన్న బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ అన్నారు. నగరంలోని 15వ డివిజన్‌లో ఎస్.చిన్నమ్మడు అనే మహిళ మృతి చెందడంతో నామినీ అయిన ఆమె భర్త కూర్మారావుకు బీమా నగదును సోమవారం పార్టీ నేత మాదారపు వెంకటేష్, జన్మభూమి కమిటీ సభ్యుడు పి.పార్వతీశం తదితరులు బీమా సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ బీమాలో చేరికతో కొంతమేర ఆసరా లభిస్తుందన్నారు. శ్రీకాకుళం నగరంలో ఇంకా 30వేల మంది ఈ పథకంలో చేరాల్సి ఉందన్నారు. అక్టోబరు నెలలో మళ్లీ ఈ సర్వే జరగనుందని, అపుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ప్రతినిధులు టి.లక్ష్మికళ్యాణ్, సీవో డి.రాము, కుటుంబ సభ్యులు ఉన్నారు.

కాలిబాటలతో లాభాలు

నరసన్నపేట:

వరి పంట కాలంలో రైతులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో కాలిబాటలు సహకరిస్తాయని నరసన్నపేట వ్యవసాయాధికారి వడ్డాది శ్రీనివాసరావు తెలిపారు. కాలిబాటల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, దిగుబడి ఏమాత్రం తగ్గదని మరింతగా పెరుగుతుందని వివరించారు. కాలి బాటలపై ఆయన కొన్ని సూచనలు చేశారు.

– ఊడ్పులో కాలిబాటలు ఇలా

వరి నాట్లు వేసేటప్పుడు కాలి బాటలు వేయాలంటే ముందుగానే రెండు గట్ల మధ్య తాడు లాగి ఆ ప్రదేశాన్ని వదిలేసి మిగిలిన రెండు వైపులా మొక్కలను నాటాలి. అలాగే వెద పొలాల్లో విత్తనాలు చల్లిన 15 నుంచి 20 రోజుల తర్వాత పైరు ఎదుగుతున్న సమయంలో బాటలు తీయవచ్చు. ప్రతి రెండు మీటర్లుకు 20 సెంటీమీటర్ల వెడల్పుతో మొక్కలను తొలగించాలి. డ్రమ్ సీడర్ అయితే ఇక వరుస వేయడం పూర్తయిన తర్వాత 20 సెంటీమీటర్ల స్థలాన్ని వదిలి మరో వరుసలో విత్తనాలు వేసుకుంటే సరిపోతుంది. కాలిబాటలు తూర్పు పడమరలకు తీయాలి.



వరి పంటలో కాలిబాటలు

ఆమడ దూరంలో చీడపీడలు

బూడిద రంగు దోమ, తెల్లదొమ, పచ్చదీపపు పురుగులను సకాలంలో గుర్తించి వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు కాలి బాటలు ఉపకరిస్తాయి. కాలిబాటలు ఉంటే ఎప్పటికప్పుడు పొలంలో చీడపీలను తెలుసుకోవచ్చు. పంట దశలో పక్షుల నుంచి ఎటువంటి ఇబ్బంది ఉండదు. వరి చేలల్లో అంతర్ సేద్యానికి కాలి బాటలు దోహదపడతాయి. కలుపు తీయడానికి అనువుగా ఉంటాయి. గాలి, వెలుతురు సక్రమంగా తగిలి దుబ్బు కడుతుంది. పిలకల శాతం బాగా పెరుగుతాయి. ఎలకల బెడద అంతగా ఉండదు. ఉన్నా తొందరగా తెలుసుకోవచ్చు. పంట కోత కోసే దశలో రైతులకు కలిగే నష్టాలను నివారించవచ్చు.



వడ్డాది శ్రీనివాసరావు

పాడి పంట

వెన్ను దశలో వరి పైర్లు వంగిపోతే వాటిని నిలబెట్టేందుకు వీలు ఉంటుంది. ప్రధానంగా ఎరువుల యాజమాన్యం చేపట్టేందుకు అనువుగా ఉంటుంది. కాలిబాటల వల్ల పైరుకు గాలి, వెలుతురు పుష్కలంగా అందుతుంది. కిరణజన్య సంయోగ ప్రక్రియ బాగా జరుగుతుంది. మొక్కల్లో పత్ర హరితం అధికంగా ఉత్పత్తి అవుతుంది. నేలలోని సేంద్రియ పదార్థాలు త్వరగా కుళ్లడానికి ఈ కాలి బాటలు దోహదపడతాయి. మొక్కలకు మంచి పోషకాలు అందిస్తాయి. కాలి బాటల వల్ల కలుపు నివారణ, ఇతర తెగుళ్ల, పురుగు మందులు పిచికారీ సులువు అవుతుంది. ఎరువులను పొలమంతా సమానంగా వేయవచ్చు.

ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా రేపు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలోని బలగ హాస్పటల్ జంక్షన్ సమీపంలో ఉన్న జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఈనెల రెండో తేదీన జాబ్‌మేళా జరగనుందని జిల్లా ఉపాధి అధికారిణి దుంపల అరుణ తెలిపారు. శుభ గృహ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నంలో సేల్స్ అసిస్టెంట్స్ పోస్టులు 80, యురేఖ ఫోర్బ్స్ లిమిటెడ్, విశాఖపట్నంలో కస్టమర్ సేల్స్ స్పెషలిస్ట్ పోస్టులు 20 భర్తీ చేయనున్నట్లు చెప్పారు. అలాగే బోనంజ హ్యూమన్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నంలో సేల్స్ పర్సన్స్ ఉద్యోగాలకై ఉచిత శిక్షణను అందించి, అనంతరం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. టెన్త్ ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి డిగ్రీ చదువుకున్న వారి వరకూ అర్హులని, 18 ఏళ్లు పూర్తయి ఉండాలని స్పష్టంచేశారు. ఆసక్తి కరమైన జీతంతోపాటు ఇతర అలవెన్సులు అందిస్తారని పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు బయోడేటాతోపాటు సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలు, ఆధార్‌కార్డు, రెండు పాస్‌ఫొటోలతో హాజరు కావాలని సూచించారు.

28 నుంచి స్పెషల్ డ్రైవ్ పరీక్షలు

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో స్పెషల్ డ్రైవ్ పరీక్షలను ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్.హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూ అవుట్ గేట్ వద్దనున్న ఎంబీఏ అనెక్చర్ భవనంలో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఏయూ వెబ్‌సైట్ www. aucoe. info లో కోర్సుల వారీగా పరీక్షల తేదీలు, సమయాలు ఉంచడం జరుగుతుందన్నారు. హాల్‌టికెట్లను ఏయూ పరీక్షల విభాగంలో పరీక్ష తేదీకి మూడు రోజుల ముందు నుంచి పొందవచ్చన్నారు.

స్పెషలిస్టు వైద్యుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ ఆస్పత్రుల్లో కాంట్రాక్టు పద్ధతిలో పని చేసేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన వైద్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఆస్పత్రుల సమన్వాయాధికారి డాక్టర్ బి.సూర్యారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గైనకాలజిస్టులు–3, ఎనస్టీస్టులు–10, పిడియాట్రిస్టులు–6, స్టాఫ్ నర్సులు 45 మందిని నియమించేందుకు దరఖాస్తులు కోేతున్నామన్నారు. అర్హులైన వారు ఆగస్టు ఎనిమిదో తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు జిల్లా వెబ్‌సైట్‌లో www. srikakulam. nic. in లో చేయాలని తెలిపారు.

101 లెక్చరర్ పోస్టులు ఖాళీ

● డీవీఈవో మల్లేశ్వరరావు

సారవకోట: జిల్లాలోని 43 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 101 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని జిల్లా వృత్తి విద్యాధికారి (ఇంటర్మీడియెట్ విద్య) బి.మల్లేశ్వరరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సోమవారం వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను గత ఏడాది గెస్టు ఫ్యాకల్టీ ద్వారా భర్తీ చేశామని, ఈ ఏడాది దీనిపై ఎటువంటి ఉత్తర్వులు రాలేదన్నారు. అయితే వీరు గత ఏడాది పనిచేసినందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాక పోవడంతో గౌరవ వేతనం అందజేయలేదని, ఉత్తర్వులు వచ్చిన వెంటనే వారి ఖాతాలకు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా మంజూరైన ఎల్.ఎన్.పేట, రాజాం బాలికలు, జి.సిగడాం, కొయ్యాం కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు, రెగ్యులర్ లెక్చరర్లు లేక పోవడంతో పక్క కళాశాలల రెగ్యులర్ లెక్చరర్లకు అదనపు బాధ్యతలు అప్పగించామన్నారు. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో 9,731 మంది విద్యార్థులు చేరారని చెప్పారు. అడ్మిషన్ల ప్రక్రియ సోమవారంతో ముగిసింది స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న డీవీఈఓ

నేటి నుంచి ‘స్వచ్ఛత’ పక్షోత్సవాలు

● ఎన్‌వైకే కోఆర్డినేటర్ కె.వి.రమణ

శ్రీకాకుళం న్యూకాలనీ: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నెహ్రూ యువకేంద్రం ద్వారా ఈ నెల ఒకటి నుంచి 15వ తేదీ వరకూ పక్షత్సోవాలను నిర్వహిస్తున్నట్లు ఎన్‌వైకే కోఆర్డినేటర్ కె.వి.రమణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పర్యావరణం, స్వచ్ఛత కార్యక్రమాలను వర్గీకరించి, సామాజిక అంశాలుగా గుర్తించి, విస్తృత ప్రచారంతోపాటు శ్రమదానం ద్వారా నూతన మార్పులతో పరిసరాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో యువజన సంఘాలు, మహిళా సంఘాలు, నేషనల్ యూత్ కార్ప్స్ (ఎన్‌వైసీ) వలంటీర్లు, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల బృందాలు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) బృందాలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మెరుగైన పనితీరును కనబర్చిన సంఘాలకు ప్రోత్సాహక బహుమతులను, అవార్డులను అందజేస్తామన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

రాజాం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి వేర్వేరు ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన 23 మంది ఉపాధ్యాయులకు ఒకే వేదికపై సత్కారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. తులసీరావు అధ్యక్షతన సోమవారం ఈకార్యక్రమం నిర్వహించా రు. సత్కారం పొందిన వారిలో వావిలపల్లి రామ్మూర్తినాయుడు, కృష్ణకుమార్, పి.వేణుగోపాల్,కె.సత్యారావు, టి.పాపారావు, జె.ఆది నారాయణ, వి.కల్యాణి, ఎం. ప్రసాదరావు, ఎంవీ రమణ, ఎ.పార్వతి, ఆర్. కృష్ణారావు, వై.దామోదరరావు, ఎస్.అరుణ, రాజ్యలక్ష్మి, కె.సుగుణ, పి.గోవింద, ఎన్.రోజ, ఎం.సునీత, ఎ.శ్రీనివాసరావు, కె.కమలకుమారి, సులోచనా రాణి, ఎస్వీ రమణలతో పాటు జూనియర్ అసిస్టెంట్ పి.అనూష్ ఉన్నారు.



వేదికపై సన్మానగ్రహీతలు

కిడ్నీ బాధితురాలికి వైద్యం నిరాకరణ

- నెఫ్రోప్లస్‌లో నమోదు కాలేదని వెనుకంజ
- మంచాలు ఖాళీ లేక డయాలసిస్ చేయని వైనం
- తీవ్ర అస్వస్థతకు గురైన మహిళ
- కృత్రిమ శ్వాస అందించిన సిబ్బంది

కాశీబుగ్గ:

అత్యవసర స్థితిలో కొట్టుమిట్టాడుతూ పలాస డయాలసిస్ సెంటర్‌కు వచ్చిన మహిళకు వైద్యం చేసేందుకు సిబ్బంది నిరాకరించారు. సదుపాయాలు లేకపోవడంతో వైద్యం చేసేందుకు కుదరదని చెప్పారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ మహిళ.. ఊపిరాడక తీవ్ర అస్వస్థతకు గురైంది. ఈ సంఘటన సోమవారం రాత్రి 8 గంటలకు జరిగింది. మందస మండలం పెద్దలోహరి బంద గ్రామానికి చెందిన మద్దు శాంతమ్మ(28) రెండు కిడ్నీలు పాడయ్యాయి. ఈ విషయం ఫిబ్రవరిలో బయటపడింది. ఇప్పటివరకు రిమ్స్‌లో నాలుగు సార్లు, విశాఖపట్నంలో 10 సార్లు డయాలసిస్ చేయించుకుంది. సోమవారం అత్యవసరంగా డయాలసిస్ చేయాల్సి రావడంతో.. పలాస ప్రభుత్వ ఆస్పత్రిలోని నెఫ్రోప్లస్ డయాలసిస్ కేంద్రానికి అంబులెన్స్‌లో రాత్రి 8 గంటలకు చేరుకుంది. డయాలసిస్ సెంటర్‌లో కేవలం 5 మంచాలు ఉండడం, నెఫ్రోప్లస్‌లో నమోదు కాకపోవడంతో వైద్యం చేసేందుకు డయాలసిస్ సెంటర్ సిబ్బంది నిరాకరించారు. దీంతో శ్రీకాకుళం, విశాఖపట్నం తీసుకుపోలేక ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు.

అక్కడి సిబ్బంది స్పందించి ఆమెకు కృత్రిమ ఆక్సిజన్‌ను అందజేశారు. ఆమె భర్త మద్దు మోహన్‌రావు కూలీగా పని చేస్తూ ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. ఆమెకు ఇద్దరు పిల్లలు. కాగా, మూడు షిఫ్టుల్లో నడుస్తున్న ఈ డయాలసిస్ సెంటర్‌లో.. అత్యవసర కిడ్నీ వ్యాధిగ్రస్తులు వస్తే వైద్యం చేసేందుకు నిరాకరించడంతో కిడ్నీ బాధితులు ఆవేదన చెందుతున్నారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రకటనలు చేసినా పూర్తిస్థాయిలో అందుబాటులో లేక కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. సోంపేట, పలాసలో ఉన్న డయాలసిస్ సెంటర్‌లలో మంచాల సంఖ్య పెంచాలని, నిబంధనలు విధించకుండా కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని వారంతా కోరుతున్నారు.



కృత్రిమ శ్వాస తీసుకుంటున్న మహిళ

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- రెండోరోజుకు '104' ఉద్యోగుల రిలే నిరాహారదీక్ష



కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న 104 ఉద్యోగులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చంద్రన్న సంచార చికిత్స '104' కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి రెండో రోజుకు చేరాయి. వీరు దశల వారీగా చేస్తున్న పోరాటంలో భాగంగా.. కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెండో రోజు శిబిరాన్ని ప్రారంభించారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నాడు అధికారం కోసం అక్కరకు రాని హామీలు గుప్పించి.. నేడు అధికారంలో ఉండగా, ఆ హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. చంద్రన్న సంచార చికిత్స లో పనిచేస్తున్న వారికి రెగ్యులర్ చేయాలని, జీతాలు పెంచాలని, కాంట్రాక్టు వ్యవస్థ నుంచి ప్రభుత్వం నేరుగా తీసుకొని, వారికి జీతాలు చెల్లించాలని తెలిపారు. కాంట్రాక్టరుని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో మహేష్, సాయి, గోవింద్, ప్రసాద్, హారిక, లత, సంతోషి, విజయలక్ష్మీ నారాయణ అవినాష్ ఉన్నారు.

ఎంత పెద్ద గుడ్డో



పెద్ద పరిమాణంతో ఉన్న కోడిగుడ్డు

నందిగాం: మండల పరిధిలోని కవిటి అగ్రహారంలోని కోడి గుడ్డు అందరినీ ఆకట్టుకుంటోంది. గ్రామానికి చెందిన బడే తిరుపతిరావుకు చెందిన కోడిపెట్ట సోమవారం గుడ్డు పెట్టింది. ఇది మామూలు గుడ్డు కంటే సైజులో పెద్దదిగా ఉంది. దీంతో దీనిని చూసేందుకు స్థానికులు తరలివచ్చారు. జన్యుపరంగా ఏర్పడిన తేడాల వల్ల గుడ్డు పరిమాణం పెద్దదిగా ఉందని నందిగాం పశువైద్యాధికారిణి డి.అశ్విణి తెలిపారు.

హోంగార్డు కుటుంబానికి చేయూత



రాజులమ్మకు చెక్కును అందజేస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

శ్రీకాకుళం సిటీ: ఇటీవల మృతిచెందిన హోంగార్డు కుటుంబానికి తోటి ఉద్యోగులు బాసటగా నిలిచారు. తమ ఒక రోజు వేతనాన్ని వారికి అందించి చేయూతనిచ్చారు. 2004వ సంవత్సరం నుంచి పోలీస్‌శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహించిన చల్లా ఆదినారాయణ అనారోగ్య కారణాలతో రెండు నెలల క్రితం మృతిచెందారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డుల ఒకరోజు వేతనం రూ.2,35,200 చెక్కును మృతుడి భార్య చల్లా రాజులమ్మకు జిల్లా ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ అందజేశారు. ఆమె కూడా మహిళా హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా హోంగార్డు కుటుంబానికి అండగా నిలిచిన సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రాజులమ్మ కుటుంబ పరిస్థితిని, పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ కె శ్రీనివాస్‌కుమార్, హెచ్‌సీ ఎస్ అప్పలరాజు పాల్గొన్నారు.

పోలీస్ ఉద్యోగాన్ని అదృష్టంగా భావించాలి

శ్రీకాకుళం సిటీ: సమాజం కోసం నిత్యం శ్రమించే పోలీస్ ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించాలని జిల్లా ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ అన్నారు. సోమవారం పదవీ విరమణ పొందిన ఎస్‌బీ ఎస్ఐ బి.కృష్ణమూర్తి, ఏఆర్ ఎస్ఐ సీహెచ్ సతపతి, కానిస్టేబుల్ బి.మోహనరావును జిల్లా పోలీస్‌కార్యాలయంలో సన్మానించారు. పోలీస్ ఉద్యోగం చాలా కీలకమైనదన్నారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిళ్లు ఎదుర్కోవడం సర్వసాధారణమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్‌కే షరీనా బేగం, డీఎస్పీ కృష్ణమూర్తినాయుడు, ఆర్ఐ రవికుమార్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.అప్పన్న పాల్గొన్నారు.

అక్కడ అధ్యయనం.. ఇక్కడ ఆచరణ

- జేసీ కె.వి.ఎన్.చక్రధరబాబు సూచన
- అనంతకు బయలుదేరిన జిల్లా విద్యార్థులు




యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జేసీ చక్రధరబాబు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా నుంచి అనంతపురం జిల్లాకు వెళుతున్న విద్యార్థులందరూ ఆ ప్రాంత స్థితిగతులపై అధ్యయనం చేయాలని సంయుక్త కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు సూచించారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో యువజనశాఖ, సెట్‌శ్రీ ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాకు బయలుదేరుతున్న బస్సు యాత్రను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చక్రధరబాబు మాట్లాడుతూ 'మన జిల్లా సంస్కృతి, సంప్రదాయాలతో పాటు అంతర జిల్లాల సంస్కృతి, సంప్రదాయాలు, అక్కడి వాతావరణ స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు విద్యార్థులందరికీ ఇదొక సదవకాశమ'న్నారు. అనంతపురంలో నీటి వనరులు, వర్షపాతం తక్కువగా ఉన్నా పంటల దిగుబడి బాగా ఉంటుందన్నారు. తక్కువ నీటితో చేసే సేద్యంపై విద్యార్థులు అవగాహన పెంచుకొని వాటిని తమ గ్రామంలోని రైతులకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా వెంకటగిరి, లేపాక్షి ప్రాంతాలు చేనేతకు ప్రసిద్ధి అని, వాటిపై కూడా అధ్యయం చేసుకుని వాటిని మన జిల్లాలోని చేనేత కార్మికులకు తెలియజేయడం ద్వారా కార్యక్రమం సఫలీకృతమైనట్లని ఆయన తెలిపా రు. అనంతలో పొందూరు ఖాదీకి ప్రత్యేకత ఉందని, అదేవిధంగా మిగిలిన వాటిలో కూడా ప్రత్యేకతను సం తరించుకునేందుకు అవసరమైన మెలకువలను తెలు సుకుని.. వాటిని ఇక్కడి చేనేత కార్మికులకు వివరించాల ని సూచించారు. అలాగే అక్కడ ఉండే ఇతర విషయాలు, స్థితిగతులపై కూడా పూర్తిస్థాయిలో అధ్యయనం చేసుకోవాలన్నారు. అంతర జిల్లాలకు వెళ్లే విద్యార్థులందరూ సొంత జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా నడుచుకోవాలని జేసీ సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్-2 పి. రజనీకాంతారావు, సెట్‌శ్రీ సీఈఓ పి. ప్రసాదరావు, జిల్లా పర్యాటక అధికారి ఎన్. నారాయణరావు, సెట్‌శ్రీ సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నేతల అరెస్టు

సీతంపేట:

ఏజెన్సీ విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏజెన్సీ యువజన సంఘాల నేతలను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, జిల్లా అధ్యక్షుడు ఎం.కనకరావు, ఏజెన్సీ యువజన సంఘం అధ్యక్షుడు ఎం.లక్ష్మణరావు, అప్పన్న విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్నారు. మార్గమధ్యంలో ఎస్ఐ కె.రాము నేతృత్వంలో పోలీసులు ఈ ర్యాలీని అడ్డుకున్నారు. నలుగురు నాయకులను అరెస్టు చేశారు. అనంతరం వీరిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల్లో అనేక సమస్యలు తిష్టవేశాయని, వీటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయన్నారు. వంట మనుషులు లేరన్నారు. మరుగుదొడ్ల సౌకర్యం లేక విద్యార్థులు అల్లాడుతున్నారన్నారు.



నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఆగస్టు.. సంబరాలకు బెస్టు

AUGUST

రాజాం :

ఈ ఆగస్టు నెల పండగలకు బెస్టు మంత్‌గా నిలుస్తోంది. మంగళగౌరీ వ్రతం నుంచి మాతృభాషా దినోత్సవం వరకు పలు విశిష్ట పండుగలకు ఈ నెల వేదిక కానుంది. సాధారణంగా ఈనెల లోనే నదులు పరవళ్లు తొక్కుతాయి. నాగావళి, వంశధార జలకళను సంతరించుకుంటాయి. సాగునీటి ప్రాజెక్ట్‌లు నీటితో తొణికిసలాడుతాయి. ఖరీఫ్ పనులు ప్రారంభమవుతాయి. వర్షాల ఆగమనం మొదలవుతుంది. దీనికి తోడు మంగళగౌరీ వ్రతం నుంచి వినాయక చవితి, శ్రీకృష్ణుని జన్మాష్టమి, రాఖీ పండగ, సిరులను ప్రసాదించే వరలక్ష్మీ వ్రతం ఇలా ఎన్నో విశిష్టతలు ఈ నెల లోనే ఉన్నాయి.

1 మంగళ గౌరీ వ్రతం..



శ్రావణ శుద్ధ పాడ్యమి నుంచి అమావాస్య వరకు గల నెల రోజుల్లో ప్రతి మంగళవారం మహిళలు మంగళ గౌరి వ్రతాన్ని ఆచరిస్తారు. తొలి మంగళవారం ఈ ఏడాది ఆగస్టు నెలలో రావడం విశేషం. విధిగానూ, ప్రాధాన్యపరంగానూ ఈ మంగళవారానికి విశిష్టత ఉంది. ముత్తైదువులు, యువతుల పూజా కార్యక్రమాల్లో నిమగ్నమవుతారు. అష్టలక్ష్మి పూజ చేసి, గింజధాన్యాలైన శనగలను ప్రసాదంగా అందజేయడం ఆనవాయితీ. పసుపు కుంకుమ చల్లగా ఉండాలని నోములు నోచుకుంటారు.

4 వరలక్ష్మీ వ్రతం..

ఈ నెలలో 4వ తేదీ శుక్రవారం పడుతోంది. శ్రావణ శుక్రవారం కావడం, అందులోనూ రెండో శుక్రవారం కావడం విశేషం. ఈ శుక్రవారం మహిళలు పుణ్యస్నానమాచరించి, సంప్రదాయ దుస్తులు ధరించి శాస్త్రయుక్తంగా పూజా క్రతువులు చేస్తారు. దేవాలయాల్లో పూజలు చేయడంతో పాటు వరలక్ష్మీ వ్రతాలు చేసి ప్రసాదాలు పంచిపెడతారు. నియమనిష్టలతో ఉండి దేవతామూర్తుల ఆశీస్సులు పొందుతారు.

7 రాఖీ పౌర్ణమి..



ఈ నెలలో 7వ తేదీన రాఖీ పండగ వస్తుంది. మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్న తరుణంలో రాఖీ పౌర్ణమి ఎంతో విశిష్టంగా మారింది. అన్నాచెల్లెళ్ల అనుబంధాలకు, ప్రేమ బంధానికి ఈ పండుగ ప్రతీతి. ఈ ఏడాది ఆగస్టు నెలలో అన్ని పండగలతో పాటు ఈ పండగ కూడా వచ్చి నెలను ఆనందంలో ముంచెత్తనుంది.

21 పోలాల అమావాస్య

శ్రావణ మాసంలో అమావాస్య రోజున చేసే పండగ (ఈ ఏడాది ఆగస్టు 21న) పోలాల అమావాస్య. పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేస్తారు. అమ్మవారికి ప్రతీకగా కందమొక్కకు పూజ చేసి మెడలో పసుపుకొమ్ము ధరించడంతో సర్వ సౌభాగ్యాలు కలుగుతాయన్నది నమ్మకం. తొమ్మిది రకాల కూరగాయలతో పులుసు వండుకుని భోజనం చేస్తారు. పనస ఆకులో ఇండ్లీ పిండిని వేసి ఆవిరి కుడుముగా చేసి తినడం పలు ప్రాంతాల్లో ఆచారంగా ఉంది. ఎక్కువగా చేనేత కార్మికులు ఈ పండగను జరుపుకుంటారు. మహిళలకు గర్భస్రావం జరుగకుండా ఉండేందుకు ఈ పండగ ద్వారా పౌష్టికాహారాన్ని తినిపిస్తారు.

14 శ్రీకృష్ణ జన్మాష్టమి..




ఆగస్టు 14న శ్రీకృష్ణుని జన్మాష్టమి రానుంది. ఆధునికత పెరుగుతున్నప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ పండగ విశేషంగా జరుపుకోనున్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడిప్పుడే ఈ పండగ ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది. ఉట్టికొట్టే ఉత్సవం ఒక క్రీడ కావడంతో అన్ని పాఠశాలల్లోని విద్యార్థులు ఈ పండగకు సమయాత్తం అవుతుంటారు. ఈ పండగలో ఒక్క ఆధ్యాత్మికతే కాకుండా ఉల్లాసం, వినోదం రంగరించి ఉండడం విశేషం. ఉట్టిలో అమర్చిన పుణ్యప్రసాదాన్ని వ్యవసాయ క్షేత్రాల్లో జల్లితే పంటలు బాగా పండుతాయనేది ప్రజలు నమ్మకం.

15 పంద్రాగస్టు వేడుక



ఎప్పుడూ ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవమే ప్రత్యేకం. ఈ నెలలో ఎన్ని పండుగలు వచ్చినా ఆగస్టు 15న నాడు పిల్లల నుంచి పెద్దల వరకు అంతా జాతీయ భావంతో ఉప్పొంగుతారు. కుల, మత, జాతి, ప్రాంతీయ భేదాలను పక్కన పెట్టి ఉత్సవంలో పాల్గొంటారు.

25 వినాయక చవితి..



భాద్రపద శుద్ధ చవితి రోజున వినాయక చవితిని (ఈ ఏడాది ఆగస్టు 25న వచ్చింది) జరుపుకుంటారు. ఈ ఏడాది ఆగస్టు నెలలో ఈ పండగ ముందుగానే వచ్చి సంబరాలు తెస్తోంది. ఈ పండగ నుంచి వరుసగా పెద్ద పండగలు వస్తాయి.

29 తెలుగు భాషా దినోత్సవం..



తెలుగు భాషకు వేయి సంవత్సరాలకు పైబడి చరిత్ర ఉంది. ఈ మాతృభాషా దినోత్సవాన్ని ఆగస్టు 29న నిర్వహిస్తారు. ఈ నెలలో అన్ని పండగలతో ఈ పండగ కూడా చెప్పుకోదగినదే. జన్మనిచ్చిన స్త్రీ మూర్తిని అమ్మ అన్ని పిలవడంతో ఉన్న తియ్యదనం మామ్ అని పిలవడంలో కనిపించదు. ఫ్యాషన్ కోసమో, పొడుగురి మెప్పు కోసమో ఆంగ్లంలో మాట్లాడడం సరికాదని గుర్తు చేసేందుకు ఈ తెలుగు భాషా దినోత్సవం నిర్వహించనున్నారు.



అప్పటి వరకు సాధారణ చెరువ
ముహూర్తంలో పుణ్య తీర్థంలా
అష్టతీర్థ రాజమహాయోగ క్రతువ
వేదికగా నిలిచింది. ఈ స్నానా
రాజమహాయోగ క్రతువు మొద
డిని దర్శించుకున్నారు.

ఊరియు



తీర్థఘాట్‌ల వద్ద పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులు


పదిహేడేళ్ల తర్వాత ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలి
గంలో మహాపుణ్యక్రతువు సోమవారం ప్రారంభమైంది
శుద్ధ అష్టమి స్వాతి నక్షత్ర ముహూర్తంలో అష్టతీర్థ రా
మహాయోగాన్ని సోమవారం వేకువజామున ఐదు గ
టలకు గణపతి పూజతో ప్రారంభించారు. పవిత్ర వం
ధార జలంతో కలశారాధన, పుణ్యాహవచనం, మం
పారాధన పూజలు నిర్వహించి తీర్థ స్నానాలకు అ
మతి ఇచ్చారు. ఈ అష్ట తీర్థ కలశాలను ఇతర తీర్థా
నూ కలిపారు. స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ద
పతులు, ఆలయ పాలక మండలి అధ్యక్షులు బలరా
ఈఓ వీవీఎస్ నారయణలు పుణ్యస్నానాలు చేశారు.
లాగే దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.శ్యా
లాదేవి తీర్థ స్నానాలను పరిశీలించారు. ఉదయం ఆ
గంటల నుంచి ప్రారంభమైన పుణ్యస్నానాలు తొమ్మి
గంటల వరకు ఉద్ధృతంగా జరిగాయి. మళ్లీ 11 గంట
తర్వాత భక్తుల రద్దీ కనిపించింది. కరకవలస, నగిరి
టకాం, అచ్చుతాపురం, మర్రివలస, అక్కరాపల్లి, కిట్ట
పాడు, డప్పాడ తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్య
భక్తులు వచ్చారు. పక్క మండలాలతోపాటు ఇతర
ల్లాల నుంచి కూడా భక్తులు పుణ్య స్నానాలకు వచ్చార

...ు అపురూప
...మారింది. మధుకేశ్వరుని నివాసం పవిత్ర క్షేత్రంలా పరిఢవిల్లింది.
...ులో భాగంగా మొదటి రోజు బిందు తీర్థం భక్తుల పవిత్ర స్నానాలకు
...లతో శ్రీముఖలింగ క్షేత్ర పవిత్రత మరోమారు లోకానికి తెలిసింది.
...టి రోజున భక్తులు బిందు తీర్థంలో స్నానాలాచరించి ముఖలింగేశ్వరు

- జలుమూరు



...క్షేత్రమాయె..
...తీర్థమాయె..!



పద్మనాభ కొండపైకి స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు



తీర్థంలో స్నానాలు చేసిన భక్తులు శ్రీముఖలింగేశ్వరునికి క్షేత్ర పాలకుడుగా వ్యవహరిస్తున్న పద్మనాభ గిరిపై ఉన్న కృష్ణార్జునులను దర్శించుకున్నారు.

కొండపైకి వెళ్లలేని వృద్ధులు మెట్ల వద్ద కొబ్బరి కాయకొట్టి పూజలు నిర్వహించారు. వీటితోపాటు ప్రధాన ఆలయం, వారాహి అమ్మవారితోపాటు పరిసర భీమేశ్వర, సోమేశ్వర ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు. తీర్థాల వద్ద జంగమదేవరల హడావుడి కనిపించింది.




పద్మనాభ గిరి మెట్ల వద్ద తులసికోటకు పూజలు చేస్తున్న మహిళలు



- శ్రీముఖలింగంలో మహాపుణ్యక్రతువు
- అష్టతీర్థ రాజమహాయోగంలో ప్రారంభమైన బిందుతీర్థ పుణ్యస్నానాలు
- శ్రావణమాసం శుద్ధ అష్టమి ఘడియలతో ప్రారంభం
- డీఎస్పీ భార్గవ రావు నాయుడు ఆధ్వర్యంలో 100 మందితో బందోబస్తు
- మరుగుదొడ్ల ఏర్పాటుపై అసంతృప్తి

వంద మందితో బందోబస్తు



జంగమదేవరల దీవెనెలు

శ్రీముఖలింగం ఉత్సవాలకు ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్‌ఐలతోపాటు హెచ్‌సీలు, కానిస్టేబుళ్లు మొత్తం వంద మంది వరకు బందోబస్తులో పాల్గొంటున్నారని డీఎస్పీ కె.భార్గవరావునాయుడు తెలిపారు. అలాగే స్నాన ఘాట్‌లు, వంశధార నది వద్ద ఎన్‌సీసీతోపాటు గజ ఈతగాళ్లను 40 మంది వరకు నియమించామన్నారు.

మరుగుదొడ్ల ఏర్పాటుపై అసంతృప్తి

బిందు తీర్థం ఘాట్ వద్ద మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు అవస్థలు పడ్డారు. వీటిని గమనించిన తహసీల్దార్ ప్రవల్లిక ప్రియ వెంటనే దేవాదాయ శాఖ, నిర్వాహకులతో మాట్లాడి పెద్ద పరదాలు కట్టించారు. అలాగే తాత్కాలిక మరుగుదొడ్డిలో నీరు పెట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అప్పటికే 11 గంటలు దాటుతున్నా సంబంధిత గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ రాలేదు. కొద్ది సమయం తర్వాత అక్కడకు వచ్చిన ఏఈని మరుగుదొడ్డి నిర్వహణపై ప్రశ్నించారు. వీటితోపాటు రెండో రోజు స్నానాలు జరగాల్సిన గయా తీర్థం వద్ద మరుగుదొడ్డి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అయితే ఇప్పటికిప్పుడు చేయలేమని ఏఈ మౌనిక తహసీల్దార్‌కు బదులిచ్చారు. ఇరవై రోజులుగా పనులు చేస్తున్నారు కదా అని అన్న తహసీల్దార్ దీనిపై కలెక్టర్‌కు నివేదిక అందిస్తానని తెలిపారు.

నా జన్మధన్యం



మాది గుంటూరు. శ్రీముఖలింగేశ్వరుడు మహిమాన్వితుడు అని పలు పురాణాల్లో చదివాను. పుట్టిన నుంచి మేము శివభక్తులం. ఎన్నో శివాలయాలు, జ్యోతిర్లింగాలు దర్శనాలు చేసుకున్నాం. గత పదేళ్లుగా శ్రీముఖలింగేశ్వరుడిని దర్శించుకుందామని అనుకుంటున్నాను. ఇటీవల 'సాక్షి' పుణ్యతీర్థంలో స్వామివారి కోసం ప్రచురణ అయిన కథనం చదివాం. తీర్థాల్లో స్నానాలు చేయాలని కుటుంబంతో వచ్చాము.

– కొల్ల విష్ణమ్మ, శివ భక్తురాలు గుంటూరు

ఇది రెండోసారి



స్వామివారి తీర్థ స్నానాలు చేయడం ఇది రెండోసారి. పుణ్యస్నానంతోపాటు పరమేశ్వరుని దర్శనం అయింది. ఏర్పాట్లు కొంత బాగున్నా మహిళలకు మరుగు సమస్య ఉంది. వీటిని పరిష్కరిస్తే బాగుంటుంది.

– చిన్నిమ్మి, స్థానిక భక్తురాలు

20 మందితో వచ్చాం

తరుచూ సాక్షిలో వస్తున్న పుణ్యతీర్థం భక్తి కథనాలు చదువుతాం. ప్రధానంగా శ్రీముఖలింగేశ్వరుని దర్శనం 'సాక్షి' వల్ల కలిగింది. తీర్థ స్నానాలు, స్వామి వారి దర్శనం, ఇతర ఆలయాలు, శివుని విగ్రహాలు చాలా బాగున్నాయి.

– కె.శశికుమార్, రమణమ్మ, గుంటూరు జిల్లా

'అష్ట తీర్థాల్లో' అపశ్రుతి

జలుమూరు: శ్రీముఖలింగం అష్ట తీర్థ రాజమహాయోగంలో సోమవారం బిందు తీర్థం స్నానాల అనంతరం అల్లాడ గ్రామానికి చెందిన రత్నాల రాహుల్ అనే ఐదేళ్ల చిన్నారి విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. బిందు తీర్థంలో తన తల్లిదండ్రులు స్రవంతి, గణపతితో స్నానం చేసిన రాహుల్ అక్కడ సమీపంలో ఉన్న అనుపురం గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లాడు. అక్కడ దుస్తులు మార్చుకుని పద్మనాభ కొండపై ఉన్న కృష్ణార్జునలను దర్శించుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో డాబా పైకి వెళ్లి దుస్తులు మార్చుకుంటూ విద్యుత్ వైరును పట్టుకున్నాడు. అది సర్వీసు వైరు కావడంతో షాక్ కొట్టింది. అక్కడే ఉన్న తల్లి బిడ్డను చూసి స్విచ్ ఆపమని గట్టిగా కేకలు వేసింది.



విద్యుత్ షాక్‌కు గురైన చిన్నారి రాహుల్

ఇంటి గడప కిందన ఉన్న తండ్రి గణపతి మెయిన్ స్విచ్ ఆపి కర్రతో వైర్లను గట్టిగా కొట్టాడు. దీంతో వైర్లకు ఉన్న రాహుల్ చేయి విడిచిపెట్టడం జరిగి పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత ఇంటి ముఖం పట్టారు.

మద్యం దుకాణాలతో రక్షణ కరువు

- మహిళలు, పిల్లలకు ఇబ్బందులు
- దాడులు, వేధింపులు పెరుగుతున్నాయి
- వాటి లైసెన్సులు రద్దు చేయండి
- గ్రీవెన్స్ సెల్‌లో లావేరు, రాజాం మండలాల విద్యార్థుల వినతి




గ్రీవెన్సుకి వచ్చిన లావేరు మండలంలోని అదపాక విద్యార్థులు, రాజాం మండలంలోని కొటారిపురం విద్యార్థులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: మద్యం లైసెన్సుడు షాపులను మూసివేయడం గానీ గ్రామాలకు దూరంగా ఏర్పాటుచేయడం గానీ చేయాలని రాజాం మండలంలోని కొటారపురం, లావేరు మండలంలోని అదపాక గ్రామానికి చెందిన విద్యార్థులు కోరారు. ఈ దుకాణాల వల్ల పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు రక్షణ లేకుండా పోతోందని వాపోయారు. వాటి లైసెన్సులు రద్దు చేయాలని వీరు గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టరుకు విన్నవించారు. మద్యం దుకాణాల వల్ల దాడులు, వేధింపులు వస్తున్నాయని, ఆ రోడ్డులో ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉందని వివరించారు. బొద్దాం–కొటారిపురం రోడ్డులోని మద్యం షాపుని ఎత్తివేయాలని ఆగ్రామానికి చెందిన లలిత, యమున, గాయత్రి, ప్రసన్న, తదితరులు కోరారు. లావేరు మండలంలోని ఆదపాక గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న మద్యం షాపు వల్ల మహిళలు, కళాశాల పిల్లలకు రక్షణ లేకుండా పోతోందని జి.సూర్యనారాయణ, సంతోష్, పాపినాయుడు, స్వాతి, మాధవి, రమ్య తెలిపారు. ఇటీవల ఇక్కడ వేధింపులకు బాలికలు గురయ్యారని, గ్రామంలో వివాదాలు చోటు చేసుకున్నాయని వివరించారు. సోమవారం గ్రీవెన్సు సెల్‌లో జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు, జేసీ–2 పి.రజనీకాంతారావు, డి.ఆర్.డి.ఎ. పీడీ జీసీ కిషోర్‌కుమార్, వివిధ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రీవెన్స్‌లో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

★ ఆరు నెలలుగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 270 మంది వేతనదారులు, కూలీలకు వేతనాలు మంజూరు కాలేదని నరసన్నపేట మండలంలోని కరగాం గ్రామానికి చెందిన వేతనదారులు పి.పద్మ, తోట లక్ష్మి, డి.రమణమ్మ తెలిపారు.

★ తాను బోన్ టీబీతో బాధపడుతున్నానని, తనది నిరుపేద కుటుంబమని, వైద్యం కోసం ఆర్థిక సాయంతో పాటు మూడు చక్రాల బండితో పాటు పింఛను ఇప్పించాలని శ్రీకాకుళం హయాతి నగరానికి చెందిన దువ్వు ఈశ్వరరావు కోరారు. తనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని వివరించారు.

★ సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత లేదని ఉపాధ్యాయులు పి.సూరినాయుడు, వై.చిన్నంనాయుడు, తదితరులు ఫిర్యాదుచేశారు.

★ పొందూరు మండలంలోని కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు లేవని, ఇక్కడ సుమారు నాలుగు వందల మంది ఉన్నారని, కొత్తగా మరుగుదొడ్లు నిర్మించాలని కళాశాల విద్యార్థులు నీలంనాయుడు, వాసవి భట్లు, సంతోష్ తదితరులు కోరారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 15 వినతులు



సమస్య వివరిస్తున్న ఫిర్యాదుదారు

శ్రీకాకుళం సిటీ: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌కు 15 వినతులు వచ్చాయి. ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ వీటిని స్వీకరించారు. త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చిన వినతుల్లో సివిల్ కేసుల విషయమై ఆరు, ఫ్యామిలీ కౌన్సెలింగ్‌కు ఒకటి, ఇతర కారణాలతో ఎనిమిది వినతులు వచ్చాయి. అడిషనల్ ఎస్పీ ఎస్‌కే షరీనాబేగం, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ వి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు 30 వినతులు రాగా, అందులో 11 రాజీ కుదిర్చారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 13 వినతులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 13 వినతులు అందాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డీఆర్‌డీఏ పీడీ జీసీ కిశోర్‌కుమార్ డయల్ యువర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వచ్చిన వినతులు పరిశీలించగా..

శ్రీముఖలింగంలో నిర్వహిస్తున్న అష్టతీర్థ రాజమహాయోగంలోని తీర్థాలకు వెళ్లే ప్రాంతంలో ఊబులు ఉన్నాయని, భక్తులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తుడు నాయుడుగారి రాజశేఖర్ కోరారు. తమ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని మందస మండలం హరిపురానికి చెందిన జి.మురళీకృష్ణ కోరారు. రాజీవ్‌విద్యామిషన్‌లో ఏఎంవోగా పనిచేసిన జగదీష్‌ను గత కలెక్టర్ సస్పెండ్ చేసి ఆరు నెలలైనా కాకముందే తిరిగి విధుల్లోకి తీసుకున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని జలుమూరుకు చెందిన టి.రాణి కోరారు. ఏడు నెలలుగా తమకు ఉపాధి వేతనం అందడం లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మెళియా పుట్టి మండలం చాపరకు చెందిన జె. సరోజిని ఫిర్యాదుచేశారు. ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని వంగర మండలం ఎంఎస్‌ఆర్ పురానికి చెందిన కేటీ బాబ్జి కోరారు. అదే గ్రామానికి చెందిన డి. శంకరరావు మాట్లాడుతూ తమ గ్రామంలోని చెరువులో పాలకేంద్రం వ్యర్థాలు కలవడం వల్ల నీరు కలుషితమవుతోందని తెలిపారు.

జలుమూరు మండలంలోని కేజీబీవీలోని ఉపాధ్యాయురాలు సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని, విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించడం లేదని గ్రామస్తుడు ఎం.రామారావు ఫిర్యాదు చేశారు. ఈ డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో వయోజన విద్య ఉపసంచాలకులు జి. కృష్ణారావు, ముఖ్య ప్రణాళిక అధికారి ఎం. శివరామ్‌నాయకర్, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు జి. రామారావు, గృహనిర్మాణ సంస్థ జిల్లా మేనేజర్ ఆర్‌వీ నర్సింగరావు, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు వైవీ శ్యామ్‌కుమార్, జిల్లా సహకార అధికారి బి. శ్రీహరిరావు, ఐసీడీఎస్ పీడీ కె. లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి

- వైద్య ఆరోగ్యశాఖ ఉప సంచాలకులు సావిత్రి



ర్యాలీ ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ఉపసంచాలకులు సావిత్రి

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు మ్యూజిల్స్ రుబిల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ఉప సంచాలకులు జి. సావిత్రి స్పష్టంచేశారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయ ప్రాంగణంలో ఎంఆర్ వ్యాక్సిన్ వినియోగంపై సోమవారం ర్యాలీ నిర్వహించారు. దీనిని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 8 వరకూ జరిగే ఎంఆర్ క్యాంపులో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరూ తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. గత ఫిబ్రవరిలో ఐదు రాష్ట్రాల్లో 3 కోట్ల 30 లక్షల మందికి వ్యాక్సిన్ వేశారని తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుండి ఏపీతో సహా 8 రాష్ట్రాల్లో ఈ ఎంఆర్ వ్యాక్సినేషన్ వేస్తారని పేర్కొన్నారు. ఇంత వరకు ప్రభుత్వపరంగా మీజిల్స్ మాత్రమే పిల్లలకు వేయడం జరిగేదని, రుబెల్లా ప్రైవేట్ ఆస్పత్రులలో వేస్తారని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఏడు రోడ్ల కూడలి వరకు జరిగింది. అనంతరం ఏడు రోడ్ల కూడలి వరకు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి దవళ భాస్కరరావు, ఆరోగ్య బాల రక్ష సమన్వయ అధికారి మెండ ప్రవీణ్, కృష్ణమోహన్, వివిధ నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాలు పడాలని సహస్రఘటాభిషేకాలు

- 1111 బిందెల నీళ్లు, 111 కొబ్బరి బొండాలతో శివునికి పూజలు

లావేరు: వర్షాలు పడాలని కోరుతూ లావేరులోని శివాలయంలో సహస్రఘటాభిషేకాలు సోమవారం నిర్వహించారు. వరుణుని తృప్తిపరిస్తే వానలు కురుస్తాయన్న నమ్మకంతో రైతులు, చేనేత కార్మికులు, గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. 1111 బిందెల నీళ్లు, 111 కొబ్బరి బొండాలతో శివునికి సహస్రఘటాభిషేకం చేశారు. వరుణుడు కరుణించి వానలు కురవాలని అందరూ ప్రార్థించారు. మధ్యాహ్నం శివాలయం వద్ద అన్నసంతర్పణ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో లావేరు మాజీ సర్పంచ్ వట్టి సత్యనారాయణ, లంకలపల్లి శ్రీనివాసరావు, పడాల పాపారావు, చేనేత కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బిందెలతో నీటిని తీసుకువెళుతున్న చేనేత కార్మికులు, రైతులు

నేడు గయా తీర్థంలో పుణ్యస్నానాలు



జలుమూరు: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో జరుగుతున్న అష్టతీర్థ రాజమహాయోగంలో రెండవ రోజైన మంగళవారం గయాతీర్థంలో పుణ్యస్నానాలు మొదలవుతాయి. అనంతరం శ్రీముఖలింగేశ్వరునికి క్షేత్ర పాలకుడుగా వ్యవహరిస్తున్న మహావిష్ణువు పాద దర్శనం చేసుకోవాలి. ప్రధాన ఆలయానికి తూర్పున ఉన్న ఈ తీర్థంలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు నీటి వసతి సమస్య వెంటాడుతోంది. తాత్కాలిక మరుగుదొడ్డి కూడా ఏర్పాటు

- వెంటాడుతున్న వసతుల సమస్య

చేయలేదు. మహిళా భక్తులు స్నాన అనంతరం దుస్తులు మార్చుకునేందుకు పరదాలు కట్టాలని కోరుతున్నారు. వీటిని పరిశీలించిన తహసీల్దార్ పదరాలు కట్టేందుకు సంబంధిత అధికారులతో చర్చించి ఏర్పాటు చేస్తామన్నారు. మురుగు సమస్యకు సంబంధించి గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈని అడిగామని ఆశాఖ నుంచి కట్టేందుకు ముందకు రాలేదన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాశీబుగ్గ: పూండి–నౌపడ రైల్వేస్టేషన్‌ల మధ్య సోమవారం ఉదయం రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి(55) మృతిచెందాడని పలాస జీఆర్‌పీ ఎస్‌ఐ కె.రవికుమార్ చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రవికుమార్ చెప్పారు.

3 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్టు



గంజాయితో పట్టుబడిన నిస్కాంత సాహు(గంజాయిని తీసి చూపిస్తున్న వ్యక్తి)

కాశీబుగ్గ: ఒడిశా నుంచి పలాసకు అక్రమంగా తరలిస్తున్న 3 కిలోల గంజాయితో ఒడిశాకు చెందిన నిస్కాంత సాహు అనే వ్యక్తిని పలాస రైల్వే హైస్కూల్ వద్ద పట్టుకున్నామని సీఐ కె.అశోక్‌కుమార్ చెప్పారు. ఈ మేరకు అతన్ని అరెస్టు చేశామన్నారు. ఆయనతో పాటు పలాస తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

బడ్డీ కొట్లు

- బడ్డీ కొట్లలో ఉదయాన్నే మద్యం అమ్మకాలు
- నామమాత్రంగా ఎక్సైజ్ దాడులు
- తెరవెనుక ఉండి బెల్టు షాపులను నడిపిస్తున్న మద్యం వ్యాపారులు



కింది ఫొటో లో ఉన్నది బడ్డీ కొట్టు కాదు.. బుడ్డీకొట్టు. ఇక్కడ వారం రోజుల క్రితం ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే వెంటనే బెయిల్ వచ్చే లా కేసు నమోదు చేశారు. దీంతో బుడ్డీకొట్టు యజమాని బెయి ల్‌పై వచ్చేశాడు. మళ్లీ కథ షరామామూలే.. బెల్టు దుకాణాలపై నమోదు చేస్తున్న కేసులు చిటికేస్తే బెయిల్ వచ్చే విధంగా ఉండడంతో బడ్డీకొట్లన్నీ బుడ్డీకొట్లుగా మారిపోతున్నాయి. ఎక్సైజ్‌దాడుల్లో దొరికితే ఇలా వెళ్లి అలా వచ్చేస్తున్నారు. అందుకే లాభసాటిగా ఉన్న ఈ బెల్టు వ్యాపారాన్ని వదలడం లేదు.



వీరఘట్టంలోని బడ్డీకొట్టులో నడుపుతున్న ఓ బెల్టు దుకాణం

వీరఘట్టం:

బెల్టుషాపులను నిషేధిస్తూ ప్రభుత్వం ఎన్నిచర్య లు తీసుకున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. ఉదయాన్నే మద్యం తాగే అలవాటు ఉన్న కొంతమంది బలహీనతలను ఆసరాగా చేసు కున్న మద్యం వ్యాపారులు కొత్త మార్గంలో మద్యం విక్రయాలకు తెరతీశారు. కొన్ని బడ్డీ కొట్లలో ఉదయం 6 గంటల్లోపే ఎంఆర్‌పీ కంటే అధిక రేట్లకు మద్యం విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. తెల వారే సరికి ప్రభుత్వ అనుమతులు ఉన్న మద్యం షాపు లు తెరవకపోవడంతో వీరంతా బడ్డీకొట్లలో ఉన్న బెల్టు దుకాణాలను ఆశ్రయిస్తున్నారు.ఇక్కడే అసలు దందా మొదలవుతోంది. ఎంఆర్‌పీ ధర కంటే రూ.15 ఎక్కువ,కల్తీతో కూడిన మందును ఇచ్చి మందు బాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. దీంతో ఉదయాన్నే మందు వేసేవారు బెల్టు దుకాణదారులకు ఆదాయవనరుగా మారారు. ఎప్పుడైనా పోలీసు లు,ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి మందు బాటిళ్లు దొరక్కుండా చేస్తున్నారు. మరి వీరికి పెద్ద ఎత్తున మందు బాటిళ్లు ఎలా వస్తున్నాయంటే ప్రభుత్వ అనుమతులు పొందిన దుకాణదారులే అమ్ముతున్నారు. ఎవరైనా తనిఖీలకు వస్తే మాపూచీ లేదు.. మాకు తెలిస్తే ముందస్తు సమాచారం ఇస్తాం.. జాగ్రత్త పడండి అనే ఒప్పందంపై బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా జరుగుతున్నట్లు సమాచారం.

ఒక్కరోజే హడావుడి..

ప్రతి పక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ జాతీయ ప్లీనరీలో ప్రకటించిన నవరత్నాల్లో ఒకటైన మద్య నిషేధాన్ని విడతల వారిగా అమలుచేస్తామని ప్రకటించడంతో తెలుగు దేశం ప్రభుత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వెంటనే బెల్టుదుకాణాలపై కపటకుట్ర ఒలకబోస్తూ కేసులు నమోదు చేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించింది. వెంటనే అధికారులు మెరుపు దాడులు చేశారు. అంతే మరుసటి రోజు నుంచి బెల్టు దుకాణాలు యథావిధిగా ఊపందుకున్నాయి.

ఇదీ పరిస్థితి..

జిల్లా వ్యాప్తంగా 38 మండలాల్లోని 1100 పంచాయతీలు, 5 నగర పంచాయతీల్లో 235 ప్రభుత్వ అనుమతులు ఉన్న మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటితో పాటు 15 బార్లు ఉన్నాయి. ఇవే కాకుండా మద్యాన్ని గ్రామగ్రామాన ఏరులై పారించేందుకు సుమారు 1500 వరకు బెల్టు దుకాణాలు ఉన్నట్లు అంచనా. ఎక్సైజ్ అధికారులు మొక్కుబడి దాడులు నిర్వహిస్తుండడంతో బెల్టు జోరు సాగుతోంది. ఫలితంగా కల్తీ మద్యంతో పాటు ధర పెంచుతూ మందుబాబులను నిలువునా దోచుకుంటున్నారు.

లీకవుతున్న ముందస్తు సమాచారం.....

హైదరాబాద్ ఇతర జిల్లాల నుంచి ఎక్సైజ్ ఉన్నతాధికారులు వచ్చేటప్పుడు మద్యం షాపులకు ముందస్తు సమాచారం లీకవుతుండడంతో వారు వచ్చేసరికి షాపుల్లో నిబంధనలు పాటించడం, ప్రింట్ ధరలకే మద్యం విక్రయిస్తుండడం పరిపాటిగా మారింది. లైసెన్సుదారుడు, నౌకర్‌నామా ఎవరి పేరుతో ఉంటే వాళ్లే మందు విక్రయించాలనేది నిబంధన. అయితే మద్యం షాపుల్లో మాత్రం ఈ ఈ నిబంధన ఎక్కడా అమలుకావడం లేదు. ఇప్పటికైనా నిబంధనలు పాటించని వైన్ షాపులపై కేసులు నమోదు చేసి, బెల్టు దుకాణాలను పూర్తిగా నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

కఠిన చర్యలు తప్పవు..

జిల్లా వ్యాప్తంగా ఈ రెండు నెలల్లో 125 బెల్టు దుకాణాలపై కేసులు నమోదు చేశాం. రాజాంలో 3, రణస్థలంలో 2, నరసన్నపేటలో 2 మద్యం షాపులను సీజ్ చేసి, వాటి లైసెన్సులు రద్దు చేశాం. ఎవరైనా బెల్టు దుకాణాలు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.

– ఎం.శివప్రసాద్,
జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్, శ్రీకాకుళం

9 గంటల ఆలస్యంగా

ఎస్‌జీటీల కౌన్సెలింగ్

శ్రీకాకుళం: శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సోమవారం ఎస్‌జీటీలకు నిర్వహించిన బదిలీల కౌన్సెలింగ్ 9 గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. ఉదయం 8 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని అధికారులు ఉపాధ్యాయులకు సమాచారమందించారు. ముందుగా తెలుగు మీడియం ఎస్‌జీటీలకు కౌన్సెలింగ్ ఉంటుందని అందరూ భావించారు. శనివారం తెలుగు మీడియం ఎస్‌జీటీలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తూ అర్ధంతరంగా వాయిదా వేయడమే దీనికి కారణం. అయితే సీనియారిటీ జాబితా పూర్తికాకపోవడంతో 12 గంటల నుంచి ఒరియా మీడియం ఎస్‌జీటీలకు కౌన్సెలింగ్ జరిపారు. సాయంత్రం 5 గంటల నుంచి తెలుగు మీడియం ఎస్‌జీటీలకు కౌన్సెలింగ్ ప్రారంభించగా ఈ ప్రక్రియ 10 గంటల వరకు కొనసాగుతూనే ఉంది. సీనియారిటీ జాబితాలో పలు పొరపాట్లు దొర్లాయని, పాయింట్ల కేటాయింపులో వ్యత్యాసాలు ఉన్నాయని ఉదాహరణతో సహా ఉపాధ్యాయులు శనివారం అధికారుల దృష్టికి తీసుకురావడంతో ప్రక్రియను వాయిదా వేసిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే సోమవారం నాటికి కూడా పూర్తి స్థాయిలో పొరపాట్లు సరిచేయలేదన్న ఆరోపణలు ఉపాధ్యాయుల నుంచి వినిపించాయి. కౌన్సెలింగ్ హాల్లో కూడా పలువురు ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికే విసిగిపోయి ఉన్న ఉపాధ్యాయులు చేసేది లేక అందుబాటులో ఉన్న స్థానాలనే కోరుకోవాల్సి వచ్చింది. జేసీ–2 రజనీకాంతారావు కౌన్సెలింగ్ ప్రక్రియను కొద్దిసేపు పరిశీలించారు. డీఈఓ ప్రభాకరరావు నేతృత్వంలో జరిగిన కౌన్సెలింగ్‌లో రాష్ట్ర పరిశీలకుడు సాయిబాబు, ఉపవిద్యాశాఖాధికారులు సుబ్బారావు, సత్యనారాయణ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ కోరుకోని వారికి ఉత్తర్వులు..

స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో బదిలీలు కోరుకోని వారికి కూడా బదిలీ ఉత్తర్వులు రావడం గమనార్హం. నరసన్నపేట మండలం బాడాం జెడ్పీ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఇంగ్లిషు స్కూల్ అసిస్టెంట్ పి.వి.రమణ కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. తనకు అనుకూలమైన స్థానం లభించక పోవడంతో బదిలీని విరమించుకున్నారు. ఇదే విషయం విద్యాశాఖ రికార్డుల్లో కూడా నమోదు చేసి సంతకం చేశారు. సోమవారం నుంచి ఉత్తర్వుల ప్రతులు వస్తుండగా రమణకు మందస మండలం బదిలీ అయినట్లు ఆయన గతంలో పనిచేసిన బాడాం స్థానం ఉద్దానం ప్రాంతం నుంచి వచ్చిన ఓ ఉపాధ్యాయునికి కేటాయించినట్లు ఉత్తర్వులు వచ్చాయి. ఇది చూసి ఆవేదనతో విద్యాశాఖాధికారులను కలిశారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. ప్రసాదరావు కూడా అధికారులను కలిసి తప్పిదాన్ని సరిచేయాలని డిమాండ్ చేశారు. రమణ బాడాంలోనే కొనసాగుతారని, ఆ స్థానాన్ని కేటాయించిన ఉపాధ్యాయుడికి వేరొక స్థానాన్ని కేటాయిస్తామని అధికారులు హామీ ఇవ్వడం గమనార్హం. నిబంధనల ప్రకారం ఇది సాధ్యపడదు. అయితే ఇటువంటి తప్పిదాలు అనేకం ఉన్నాయని కావాలనే ఇలా చేశారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. తప్పిదం సరిచేసే ముసుగులో మిగిలి ఉన్న స్థానాల్లో ఏదో ఒక మంచి స్థానాన్ని కేటాయించేందుకు వ్యూహ రచన జరిపి ఇలా చేశారన్న వాదన ఉపాధ్యాయుల నుంచి వినిపిస్తోంది. ఇటువంటి వాటి కోసమే కొన్ని స్థానాలను చూపించకుండా ఉంచారని ఇందుకు ఉదాహరణగా జలుమూరు మండలం చలవానిపేట ఫిజికల్ సైన్స్ పోస్టును చెప్పవచ్చని ఉపాధ్యాయులు అంటున్నారు. ఇవన్నీ ఉదాహరణలేనని, ఇలాంటివి ఎన్నో ఉన్నాయని వారంతా ఆవేదనతో చెబుతున్నారు.

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా శవ్వాన



ఉమామహేశ్వరిని అభినందిస్తున్న బీజేపీ నేతలు

శ్రీకాకుళం న్యూకాలనీ: సెన్సార్ బోర్డు సభ్యురాలుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శవ్వాన ఉమామహేశ్వరిని నియమించారు. ఈ మేరకు సీబీఎఫ్‌సీ(సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్) నుంచి సోమవారం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా శ్రీకాకుళంలోని తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉమామహేశ్వరి మాట్లాడుతూ 16 ఏళ్లుగా బీజేపీలో వివిధ స్థాయిలో పదవులు నిర్వహించినందుకు, పార్టీకి చేసిన సేవలకు గాను ఈ గుర్తింపు లభించిందన్నారు. సెన్సారు బోర్డు సభ్యురాలిగా రెండేళ్లపాటు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. సెన్సారు బోర్డులో మొత్తం 66 సభ్యులు ఉంటారని, శ్రీకాకుళం జిల్లా నుంచి తనను నియమించడం సంతోషకరమన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు శవ్వాన వెంకటేశ్వరరావు, సంపతిరావు నాగేశ్వరరావు, జి.భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

సిఫారసులకే పెద్దపీట..!

- సబ్జెక్టు కాంటాక్ట్ నియామకంలో రాజకీయ జోక్యం
- నేరుగా అధికారులకు ఫోన్ చేసిన మంత్రి అచ్చెన్న

ఎచ్చెర్ల క్యాంపస్: సబ్జెక్టు కాంటాక్ట్.. యూనివర్సిటీల్లో రెగ్యులర్ బోధకులు లేనిచోట ఒప్పంద పద్ధతిలో భర్తీ చేసే పోస్టు. తర్వాత దశలో వీరినే కాంట్రాక్ట్ పద్ధతిలో సబ్జెక్టు అసోసియేట్‌గా, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా తీసుకుంటారు. ఇంతటి ప్రాధాన్యమున్నా ఈ పోస్టుల భర్తీలోనూ రాజకీయ జోక్యం తప్పడం లేదు. ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ఈ ఏడాది కొత్తగా ఎమ్మెస్సీ ఫిజిక్స్ కోర్సు ప్రారంభించారు. ప్రథమ సంవత్సరంలో 30 మంది విద్యార్థులు చేరారు. ప్రస్తుతం రెగ్యులర్ బోధకులు లేని విభాగాల్లో ఒప్పంద పద్ధతిలో సహాయ ఆచార్యులు, సబ్జెక్టు కాంటాక్ట్‌లను నియమిస్తున్నారు. సబ్జెక్టు కాంటాక్ట్‌నే భవిష్యత్తులో ఒప్పంద ఆచార్యులుగా నియమిస్తున్నారు. యూనివర్సిటీలో ఇప్పటికే అన్ని కోర్సుల తరగతులు ప్రారంభమయ్యాయి. ఫిజిక్స్ క్లాస్ వర్కు మాత్రం జరగడం లేదు. ఈ నేపథ్యంలో మొదటి ఏడాది తరగతుల నిర్వహణ కోసం దరఖాస్తులు ఆహ్వానించారు. ఆంధ్రా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ దుర్గాప్రసాదరావు సమక్షంలో వర్సిటీలో సోమవారం నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. దరఖాస్తు ఆహ్వాన సమయంలో డాక్టరేట్, నెట్, స్లెట్ అర్హతలు ఉన్న వారు అర్హులుగా పేర్కొన్నారు. దీనికోసం 11 మంది దరఖాస్తు చేసుకోగా 8 మంది హాజరయ్యారు. వీరిలో డాక్టరేట్ ఉన్న వ్యక్తి దరఖాస్తు చేసినా హాజరు కాలేదు. నెట్ అభ్యర్థి హాజరైనా బోధన సబ్జెక్టు లేని కారణంగా తిరస్కరించారు. ఇద్దరు పీజీ అర్హత ఉన్నవారు మాత్రమే హాజరయ్యారు. హాజరైన వారిలో ప్రతిభ, విద్యార్హత, బోధన నైపుణ్యం, అవసరం అయితే విద్యార్థుల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. అయితే మంత్రి అచ్చెన్నాయుడు నేరుగా ఒకరికి సిఫారసు చేసినట్లు తెలిసింది. దీంతో నైపుణ్యం, ప్రతిభతో సంబంధం లేకుండా నియామకాలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం సబ్జెక్టు కాంటాక్ట్‌కు రూ.18,000 వేతనం చెల్లిస్తారు. తర్వాత సెమిస్టర్‌కు మళ్లీ సిఫారసులు ఉంటే ఒప్పంద సహాయ ఆచార్యునిగా ఉన్నతి కల్పించే అవకాశం ఉంటుంది.



విషయ పరిజ్ఞానాన్ని పరీక్షిస్తున్న దృశ్యం

‘35 ఏళ్లు సేవలందించడం అభినందనీయం’



నారాయణను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో 35 ఏళ్లు కండక్టర్‌గా విధులు నిర్వహించి ఇటు సంస్థకు, అటు యూనియన్‌కు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన ఎస్ఎస్ నారాయణ ఎంతో అభినందనీయుడని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఉప ప్రధానకార్యదర్శి పలిశెట్టి దామోదరరావు అన్నారు. ఎస్ఎస్ నారాయణ పదవీవిరమణ సందర్భంగా శ్రీకాకుళంలోని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఉద్యోగికైనా పదవీవిరమణ సహజమన్నారు. యూనియన్‌ను నమ్ముకుని సిద్ధాంతపరంగా పనిచేశారన్నారు. అందరితో మంచిగా ఉంటూ అందరి మన్ననలు పొందడం గొప్ప విశేషమన్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఈయూ నాయకులు బి.కె.మూర్తి, కొర్లాం గణేశ్వరరావు, ఎస్ఎస్ఆర్ శర్మ, కె.సుమన్, కె.బాబూరావు, జి.త్రినాథ్, ఎస్.వి.రమణ, కూన గోవిందరావు, కె.బి.రావు, మూర్తి, టి.వి.రావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

శ్రీకాకుళం సిటీ: మానవ అక్రమ రవాణాను అరికట్టాలని సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యామలాదేవి అన్నారు. యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం, చైల్డ్‌లైన్ ప్రాజెక్టుల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బలగ మున్సిపల్ హైస్కూల్‌లో మానవ అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రజలు అన్ని రకాల చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ లక్ష్మయ్య, ఏఎస్‌ఐ పీవీ రమణ, చైల్డ్‌లైన్ నోడల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఐసీపీఎస్ ప్రొటెక్షన్ అధికారి లక్ష్మునాయుడు, మల్లేశ్వరరావు, ఏహెచ్‌టీయు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక అలంకరణ



శ్రీకాకుళం సిటీ: శ్రావణ మాసం పర్వదినం సందర్భంగా నగరంలో నానుబాలవీధిలో ఉన్న విజయదుర్గ అమ్మవారిని ధైర్యలక్ష్మిగా అలంకరిస్తున్నారు. అమ్మవారు మంగళవారం ఈ రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణశర్మ, ఫణీంద్రశర్మలు విజయదుర్గ అమ్మవారికి సోమవారం రాత్రి ధైర్యలక్ష్మిగా విశేషాలంకరణ చేశారు.

సాక్షి సినిమా



సరస్వతి –గౌతమ్‌నంద
సూర్యమహల్– గౌతమ్‌నంద
చంద్రమహల్ –గౌతమ్‌నంద
మారుతి – శమంతకమణి
కిన్నెర – నిన్ను కోరి
కీర్తన – వాసుకి
ఎస్‌వీసీ – ఫిదా
రామకృష్ణ – డీజే
కీర్తిక – మాయామాల్

అవధానం అంటే తెలుగుభాషా వైభవం

శ్రీకాకుళం సిటీ: అవధానం అంటేనే తెలుగు భాష, తెలుగు పద్యంల వైభవమని ప్రఖ్యాత సంగీత నవావధార రూపకర్త, హంస అవార్డు గ్రహీత డాక్టర్ మీగడ రామలింగస్వామి అన్నారు. సోమవారం రాత్రి స్థానిక అంబేడ్కర్ ఆడిటోరియంలో చంద్రజ కల్చరల్స్, చారిటీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 111వ సంగీత నవావధాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పండితులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఇప్పటివరకు 100 వరకు నవావధాన కార్యక్రమాలు నిర్వహించానని, వాటిలో 45 కార్యక్రమాలు ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాల్లో నిర్వహించానని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 101 నవావధాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. నాటకం అంటే భాషావిన్యాసం అని, పద్యనాటకానికి ఉత్తరాంధ్ర జిల్లాల్లో గిరిజన గ్రామాలు వన్నె తెచ్చాయని కొనియాడారు. తూర్పు భాగవతాన్ని కొనియాడారు. ఈ అవధానంలో పలువురు పండితులు ఎన్. భాస్కరశాస్త్రి, నిష్టల నర్సింహమూర్తి, డాక్టర్ పి. శాంతమ్మ, పైడి హరనాథరావు, డి.శంకరరావు, భమిడిపాటి గౌరీశంకర్, మాడూరి నర్సింగరావులు అడిగిన పలు సమస్యలను, దత్తపదులను, వర్ణనలను అలవోకగా వివరించారు. కార్యక్రమంలో చంద్రజ కల్చరల్స్, చారిటీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు చంద్రజ, డీవీ స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి మధు, డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, శ్రీదుర్గా మహాపీఠం (నెల్లిమర్ల) సమతానందస్వామీజీ, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పాటలపోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన పి.రాధాకృష్ణ, ఎన్.హారికలతో పాటు మరో 10 మంది విజేతలకు ముఖ్య అతిథి మీగడ రామలింగస్వామి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.



నవావధాన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ మీగడ రామలింగస్వామి



పాల్గొన్న కళాకారులు, ప్రేక్షకులు

‘లక్ష్యమే ప్రధానం’



శ్రీనివాసరావుకు జ్ఞాపికను అందజేస్తున్న విద్యాసంస్థల అధినేత స్వామినాయుడు

పాత శ్రీకాకుళం: విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని విద్యనభ్యసించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ జె. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మునసబుపేటలోని గాయత్రి కళాశాలలో కామర్స్, మేనేజ్‌మెంట్ సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు కోసం ఫ్రెషర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను విజ్ఞానానికి మాత్రమే ఉపయోగిస్తే మేలు చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి తాము నివసిస్తున్న ప్రదేశాన్ని దత్తత తీసుకునే విధంగా తయారవ్వాలన్నారు. ఆ రోజే చదివిన చదువుకు సార్థకత వస్తుందన్నారు.



ఆకట్టుకున్న నృత్యాలు

అనంతరం మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన క్విజ్, బృంద చర్చల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో భాగంగా 60 మంది జూనియర్, సీనియర్ విద్యార్థులు కలిసి ఫ్లాష్ మాబ్ చేశారు. డి.నేహ చేసిన సంప్రదాయ నృ త్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గురజాడ విద్యాసంస్థల అధినేత జీవీ స్వామినాయుడు, ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు, కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగా ధిపతి కెప్టెన్ వంగా మహేష్, కంప్యూటర్స్ విభాగాధిపతి పొన్నాన సీతారాములునాయుడు ప్రసంగించారు. ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ శ్రీనివాసబాబు, అధ్యాపకులు టి. బాలాజీ. జె. ప్రభాకరరావు, పి. గీత, ఎన్. మధు, ఎంవీ రమేష్, ఎస్. జగదీష్, పి. ధనలక్ష్మి, ఎన్. పావని, పి.రవికుమార్, ఎం. రమేష్‌శర్మ, ముద్దాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకాహం

శ్రీకాకుళం సిటీ: నగరంలోని కళింగ వైశ్య కల్యాణ మండపంలో మంగళవారం సాయి నామ సంకీర్తన ఏకాహం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సాయి నామ సంకీర్తనతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సాయి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీకాకుళం పోలీసు అధికారుల నంబర్లు

జిల్లా ఎస్పీ	- 9440795800
ఓఎస్‌డీ	- 9440795801
శ్రీకాకుళం డీఎస్పీ	- 9440795803
ఒకటోపట్టణ సీఐ	-9440795806
ఒకటోపట్టణ ఎస్ఐ	-9440795818
రెండోపట్టణ సీఐ	- 9440795819
ఒకటోపట్టణ పోలీస్‌స్టేషన్	08942-222333
రెండోపట్టణ పోలీస్‌స్టేషన్	08942-222128
జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ కార్యాలయం	08942-222508
అడిషనల్ సూపరిండెంటెంట్ ఆఫ్ పోలీస్	08942-222514
ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ (ఆర్ఐ) కార్యాలయం	08942-281859
శ్రీకాకుళం డీఎస్పీ కార్యాలయం	08942-223479
ఒకటో పట్టణ సీఐ పోలీస్‌స్టేషన్	08942-222506
శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్	08942-221451
గార పోలీస్‌స్టేషన్	08942-233133
మహిళా పోలీస్‌స్టేషన్	08942-229780
ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్	08942-223066
డీసీఆర్‌బీ కార్యాలయం	08942-226533

టీడీపీ నేత అరాచకాలపై గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు

పాతశ్రీకాకుళం: మండలంలోని గనగళ్లవానిపేట పంచాయతీ నర్సయ్యపేట గ్రామానికి చెందిన టీడీపీ నేత మైలపల్లి నర్సింగరావు చేస్తున్న అక్రమాలపై ఆ గ్రామస్తులంతా సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో అదనపు జేసీ పి.రజనీకాంతరావుకు ఫిర్యాదు చేశారు. అవసరం లేని చోట రోడ్లు వేయడం, రామమందిరాన్ని స్వప్రయోజనాలకు వాడుకోవడం వంటి వాటిని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డు విషయమై కూడా ఆదివారం గ్రామస్తులతో ఆయనకు వాగ్వాదం జరిగింది. తమ గ్రామంలో ఎక్కడా సరైన రోడ్లు లేవని, ప్రజలు నివాసముండని జీడి తోటల మధ్య రోడ్లు వేసి ఏం ప్రయోజనమని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ గ్రామంలో జరగుతున్న రోడ్డు వివాదాల పనులపై దృష్టి సారించాలని ఆ ఫిర్యాదులో కోరారు.



అవసరం లేని చోట రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. 'మొదటి రౌండ్ టేబుల్' సమావేశాన్ని ప్రారంభించిన వారెవరు?
1) రెండో చార్లెస్
2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జి
4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి. మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్ దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూనా
3) వార్ధా 4) ఢిల్లీ

19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్. మేల్కోటి

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్
2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆధోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. 'స్వరాజ్' అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి. రాజగోపాలాచారి
4) సి.ఆర్. దాస్

27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్
2) లార్డ్ కారన్‌వాలిస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశాడు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. 'షాబందర్' అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విషయాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి
2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే..?
1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) యానాం – ఫ్రెంచ్
2) గోవా – పోర్చుగీసు
3) పులికాట్ – డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి. రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటెన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం. ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్ లోడి 4) ఇబ్రహీం లోడి

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం
4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు
2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
4) ఫ్రెంచ్‌వారు

44. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయనం కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ

45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్
2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
4) జెస్యూట్లు

46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడ
2) బెంగాలీ
3) పంజాబీ
4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు
4) షాజహాన్

48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
1) మైఖేల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వన్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కింది వాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సేమాక్ డోనాల్డ్
2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

What is the average speed of..



B. Ravipal Reddy
Director, SIGMA, Hyderabad.

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. **Formulas**
   The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.
   $D = T \times S$
   $T = \frac{D}{S}$; $S = \frac{D}{T}$
   D- Distance; T- Time, S-Speed
2. **Units**
   If Distance in km and Time in hours then Speed should be in: km/hr
   If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec
3. **Units conversion**
   1 km = 1000 m
   1 hr = 3600 sec
   To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$
   To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$
4. If a person travelled two equal distances at 'x' km/hr and 'y' km/hr, then his average speed $= \frac{2xy}{x+y}$
5. If a person travelled three equal distances at 'x' km/hr, 'y' km/hr and 'z' km/hr, then his average speed $= \frac{3xyz}{xy+yz+zx}$
6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$
7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then
   A's Speed : B's Speed $= \sqrt{T_2} : \sqrt{T_1}$
8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.
9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.
10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?
   1) 60 km/hr 2) 62 km/hr
   3) 64 km/hr 4) Can't be determined
   5) None of these

Sol: Speed $= \frac{816}{12} = 68$ km/ hr ***Ans: 5***

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?
   1) 40 km/hr 2) 25 km/hr
   3) 15 km/hr 4) 12.5 km/hr
   5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $= \frac{75}{25} = 3$ hrs
Time taken to cover next 25 km of distance $= \frac{25}{5} = 5$ hrs
Time taken to cover last 50 km of its journey $= \frac{50}{25} = 2$ hrs
Average Speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$
$= \frac{75+25+50}{3+5+2}$
$= \frac{150}{10} = 15$ km/hr ***Ans: 3***

3. The speed of truck is $\frac{1}{3}$rd of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?
   1) 85 km/hr 2) 82 km/hr
   3) 81 km/hr 4) 87 km/hr
   5) None of these

Sol: The speed of the train $= \frac{1230}{5} = 246$ km/hr
The speed of the truck $= \frac{1}{3} \times 246 = 82$ km / hr ***Ans: 2***

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?
   1) 380 km 2) 440 km
   3) 360 km 4) 460 km
   5) None of these

Sol: The speed of the tractor $= \frac{336}{21} = 16$ km/hr
The speed of the bus $= \frac{5}{2} \times 16 = 40$km/hr
The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km ***Ans: 5***

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?
   1) 3 hours 2) 6 hours
   3) 12 hours 4) 5 hours
   5) None of these

Sol: The time of first half of his journey $= \frac{12}{4} = 3$ hours
The time of second half of his journey $= \frac{12}{8} = 1\frac{1}{2}$ hours
The time for total journey $= 3 + 1\frac{1}{2} = 4\frac{1}{2}$ hours ***Ans: 5***

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?
   1) 5 : 4 2) 4 : 5
   3) 13 : 5 4) 5 : 13
   5) None of these

Sol: The required ratio $= \frac{195}{3} : \frac{364}{7} = 65 : 52 = 5 : 4$ ***Ans: 1***

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?
   1) 30 minutes 2) 1 hour
   3) 1 hr 30 minutes
   4) 2 hours
   5) None of these

Sol: The time for total journey (without halting) $= \frac{522}{58} = 9$ hours
The time for total journey (with halting) = 11 hours
The tourist bus halted time = 11 – 9 = 2 hours ***Ans: 4***

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?
   1) 30 km/hr 2) 20 km/hr
   3) 35 km/hr 4) 36 km/hr
   5) None of these

Sol: The average speed of the car $= \frac{3250}{65} = 50$ km/hr
The average speed of the bus $= \frac{3}{5} \times 50 = 30$ km/hr ***Ans: 1***

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?
   1) 12 2) 14
   3) 11 4) 13
   5) None of these

Sol: The circumference of the circular path $= 2\pi r = 2 \times \frac{22}{7} \times 14 = 88$ meters
Distance covered by B = T× S = 4 × 9 = 36 meters
Remaining path to covered by A = 88 – 36 = 52 meter
So, A covers the distance 52 meter in 4 minutes
A's speed $= \frac{52}{4} = 13$m/min. ***Ans: 4***

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?
   1) 40 km/hr 2) 24 km/hr
   3) 15 km/hr 4) 18 km/hr
   5) None of these

Sol: Time for first 45 km $= \frac{45}{15} = 3$hrs
Time for next 50 km $= \frac{50}{25} = 2$ hrs
Time for last 25 km $= \frac{25}{10} = 2.5$hrs
The average speed: $= \frac{\text{Total distance}}{\text{Total Time}}$
$\frac{45+50+25}{3+2+2.5} = \frac{120}{7.5} = 16$ km/hr ***Ans: 5***

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?
   1) 24 min. 2) 27 min.
   3) 23 min. 4) 29 min.
   5) None of these

Sol: Speed = 69 km/hr
Time = 35 minutes $= \frac{35}{60}$ hours
Distance $= \frac{35}{60} \times 69$ km/hr
Second case Speed = 69 + 36 = 105 km/hr
Second case time $= \frac{35}{60} \times 69 \times \frac{1}{105} = \frac{23}{60} = 23$ minutes ***Ans: 3***

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?
   1) 6 km 2) 12 km
   3) 18 km 4) 24 km
   5) None of these

Sol: His average speed $= \frac{2 \times 15 \times 60}{15+60}$
$= \frac{1800}{75} = 24$ km/hr
Time = 30 minutes = ½ hr
Total distance (house to office and office to house) = ½ × 24 = 12 km
The distance between house and office $= \frac{12}{2} = 6$ km. ***Ans: 1***

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?
   1) 3 km 2) 5 km
   3) 4 km 4) 3 ½ km
   5) None of these

Sol: 1st day:
Let Distance = x km
Speed = 3 km/hr
Time $= \frac{x}{3}$ hrs
2nd day:
Distance = x km
Speed = 4 km/hr
Time $= \frac{x}{4}$ hrs
The time difference in 2 days = 9 + 6 = 15 minutes
$= \frac{15}{60}$ hrs = ¼ hrs
According to the question
$\frac{x}{3} - \frac{x}{4} = \frac{1}{4}$
$4x - 3x = 3$
$x = 3$ km ***Ans: 1***

BANK POs, Clerks Special
Quantitative Aptitude

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



G _ _ B _ _ _


_ O _ _ E

_ E _

R _ _ _ _ _ E _

_ _ _ K

దారి చూపండి..!



ఔనా!



మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి



ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు



చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాప్తిచెందింది.



ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

నాన్నా చెప్పవా?

రాబీస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?



లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస్ వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్‌సిఫిలిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్‌ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్‌లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్‌వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.


జవాబులు: Ans: gobbler, goose, hen, rooster, duck

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.







పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.




బొమ్మను గీయండి - రంగులు వేయండి

కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.





చుక్కలు కలపండి - రంగులు వేయండి





నేడు 7 గంటల నుంచే టీచర్ల బదిలీల కౌన్సెలింగ్

శ్రీకాకుళం: జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా మంగళవారం ఉదయం 7 గంటల నుంచే కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఈఓ ఎ. ప్రభాకరరావు తెలిపారు. సీనియారిటీ జాబితాలోని క్రమసంఖ్య 501 నుంచి 1300 వరకు ఉన్న ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు



విజేతలను అభినందిస్తున్న చెస్ అసోసియేషన్ ప్రతినిధులు

టెక్కలి: జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం టెక్కలి ఏపీ ఎంజేపీ గురుకుల పాఠశాలలో అండర్–15 విభాగం చదరంగ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 38 మంది క్రీడాకారులు హాజరు కాగా వారిలో ప్రతిభ కనబరచిన వారిని విజేతలుగా ప్రకటించారు.బాలికల విభాగంలో పి.చరిష్మా (శ్రీకాకుళం), యు.ఉదయభాను(ఏపీ ఎంజేపీ పాఠశాల), సి.హెచ్.రజని, ఎస్.రేవతి విజేతలుగా నిలిచారు. బాలుర విభాగంలో బి.భీమతేజ(శ్రీకాకుళం), బి.యశ్వంత్, బి.శ్రీనుబాబు, ఎ.కిషోర్(కోటబొమ్మాళి), బి.రాజేష్ తదితరులు విజేతలుగా నిలిచారు. వీరంతా ఈ నెల 4 నుంచి విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని చెస్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.భీమారావు తెలిపారు. అండర్ –9 విభాగంలో బి.వెంకటసాయి, సాయిచరణ్ ఆదిత్య, రోహిత్ తదితరులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పాపారావు, ప్రతినిధులు లోకేష్, రైకన్న, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాపోటీలకు ఆహ్వానం

సీతంపేట: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ఆధ్వర్యంలో జిల్లాలో గిరిజన యువకులకు వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు ఐటీడీఏ పీఓ ఎల్.శివశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల నుంచి 18 ఏళ్ల దాటిన గిరిజన అభ్యర్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. ప్రతి జట్టుకు 8 మంది సభ్యులు ఉండాలని చెప్పారు. నాకౌట్ విధానంలో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 4లోపు ఐటీడీఏ టోల్ ఫ్రీ నంబర్ 1800 4259855, 9441054409కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

జూనియర్ వాలీబాల్ జిల్లా జట్టుకు శిక్షణ



జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో పీఈటీలు

రేగిడి : మండల పరిధిలోని ఉంగరాడమెట్ట వద్ద సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఆవరణలో సోమవారం జూనియర్ వాలీబాల్ జిల్లా జట్టుకు శిక్షణ ప్రారంభించామని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి తెంటు రామజోగినాయుడు తెలిపారు. జిల్లా నుంచి 12 మంది అండర్ –14 క్రీడాకారులను ఇటీవల జిల్లా స్థాయిలో ఎంపికచేశారని పేర్కొన్నారు. కవిటి, ఉర్లాం, కందిశ, ఏవీపురం, మందరాడ, ఉంగరాడమెట్ట, తునివాడ, వంగర పాఠశాలల నుంచి ఎంపికైన వీరికి ఈ నెల 2 వరకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు గూడూరులో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్–14 వాలీబాల్ పోటీల్లో వీరు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ కె.రామచంద్రుడు, పీడీ వై.వి.రమణ, ప్రిన్సిపాల్ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో కార్మిక సేవలు బంద్

- విజయవంతమైన ఒక్క రోజు సమ్మె
- ఇబ్బందిపడిన రోగులు



రిమ్స్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులు

సమస్యలు పరిష్కరించాలి



పీఎఫ్ సమస్య పరిష్కరించాలి. జీత భత్యాలను ప్రభుత్వమే నిర్వహించాలి. కార్మికులపై వేధింపులు ఆపాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి. జీఓ 151ను కచ్చితంగా అమలుచేసి బకాయిలు చెల్లించాలి.

–డి.సింహాచలం,
రిమ్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు

శ్రీకాకుళం పాతబస్టాండ్:

జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో కార్మికుల ఒక్క రోజు (ఆదివారం రాత్రి 8 నుంచి సోమవారం రాత్రి 8 గంటల వరకు) విజయవంతమైంది. 552 మంది కార్మికులు విధులను బహిష్కరించారు. వార్డుల్లో ఎక్కడిసేవలు అక్కడే నిలిచిపోవడంతో రోగులు ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికే అంతంతమాత్రంగా పారిశుధ్యం ఉన్న రిమ్స్‌లో తాజా సమ్మెతో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఎస్టీపీ ప్లాంట్ సిబ్బంది విధులకు దూరంగా ఉండటంతో దుప్పట్లు, కాటన్ స్టెరిలైజేషన్, ఇతర వాషింగ్ చేసే పనులు నిలిచిపోయాయి. వివిధ వార్డులు, కళాశాల, క్యాజువాలిటీ, ప్రధాన ద్వారం వద్ద సెక్యూరిటీ కూడా లేకుండా పోయే పరిస్థితి నెలకొంది. ఎఫ్ఎన్ఓలు, ఎంఎన్ఓలు, సమ్మెలో ఉండడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు.

ఎనిమిదో రోజుకి చేరిన రిలే నిరాహారదీక్షలు

రిమ్స్‌లో కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 8వ రోజుకి చేరాయి. ఈ కార్యక్రమాన్ని సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు ఎం.ఆదినారాయణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ నారాయణరావు, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఎనిమిది రోజులుగా వందలాది మంది ఉద్యోగులు దీక్షలు చేస్తుంటే, ప్రభుత్వం అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రిమ్స్ కార్మికుల జీత భత్యాలు నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమస్యపై కలెక్టర్ జోక్యం చేసుకొని పీఎఫ్,ఇతర సదుపాయాలు కల్పించాలని కోరారు. కేడీపీఎస్ కార్యదర్శి డి.గణేష్ మట్లాడుతూ రిమ్స్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు బకాయిలు చెల్లించాలని, జీఓ 151 ప్రకారం పెంచిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు రిమ్స్ అభివృద్ధిలో భాగస్వాములని, వారికి నెలవారీ జీతాలు, ఇతర సదుపాయాలు కల్పించాలని విన్నవించారు. దీక్షలో బి.శ్రీను, రమణమ్మ, మాధవ, పోలమ్మ, మీనాకుమారి కూర్చున్నారు. కార్యక్రమంలో ఎ.అరుణ, కె.ఈశ్వరరావు, రాజేశ్వరరావు, శ్రీను, మల్లేసు, రామారావు, అప్పారావు, రేవతి తదితరులు ఉన్నారు.



పేరుకుపోయిన మందుల కవర్లు



వరండాలో పారిశుధ్యం దుస్థితి

అండర్–16 బాలురు క్రికెట్ జట్టు ఖరారు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా అండర్–16 బాలుర క్రికెట్ జట్టు ఖరారైంది. 15 మంది సభ్యులతో కూడిన తుది జట్టు జాబితాను ఏసీఏ నార్త్‌జోన్ క్రికెట్ కార్యదర్శి, జిల్లా క్రికెట్ ఆపరేషన్స్ ఇన్‌చార్జి జి.వి.సన్యాసిరాజు సోమవారం ప్రకటించారు. నరసన్నపేట ప్రభుత్వ కళాశాల మైదానం వేదికగా ఇటీవల నిర్వహించిన ఎంపికల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను తుది జట్టుకు ఎంపికచేసినట్లు తెలిపారు. జట్టు అన్ని విభాగాల్లోను సమతూకంగా ఉండేలా ఎంపిక చేశామన్నారు. సెలక్టర్లు కె.ఎన్.వి.కృష్ణమోహన్, పి.బంగార్రాజు, మణ్యాల అవినాష్‌లు జట్టును ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 3 నుంచి అంతర్ జిల్లాల అండర్–16 క్రికెట్ పోటీలు జరగనున్నాయని తెలిపారు. పేరిచర్ల, నర్సీపట్నం, ఒంగోలు కేంద్రాలుగా జరిగే అండర్–16 క్రికెట్ టోర్నీలో జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహించనుందన్నారు. ఇందుకోసం ఈ నెల 2న జిల్లా జట్టు ఇక్కడ నుంచి బయలుదేరుతుందని పేర్కొన్నారు. జట్టుకు కోచ్ కమ్ మేనేజర్‌గా కె.శ్రీనివాస్ (నరసన్నపేట) వ్యవహరించనున్నారని తెలిపారు.

జిల్లా జట్టు ఇదే..

ఎం.సూర్యకిరణ్ (కెప్టెన్), టి.విజయ్, డి.అఖిల్‌కుమార్, ఎన్.మీర్‌హైదర్, ఎస్.డి.ఎన్‌వి ప్రసాద్, వి.గణేష్, ఎం.సాయియశ్వంత్, డి.వశిష్ట, కె.సాయికుమార్, డి.కులశేఖర్, కె.కార్తీక్, యు.తరుణ్‌కుమార్, ఆర్.శ్రీవర్దన్, పి.జయవర్ధన్, వై.జ్ఞానతేజతో పాటు స్టాండ్‌బైగా హర్షా అగర్వాల్, హెచ్ అవినాష్, కె.అమిత్, గౌతమ్, జి.ఢిల్లీరావులు ఎంపికయ్యారు.

తైక్వాండో పోటీల్లో ఇచ్ఛాపురం విద్యార్థుల ప్రతిభ



విజేతలకు అభినందనలు తెలుపుతున్న కోచ్‌లు

ఇచ్ఛాపురం: ఆగ్రాలోని ఆగస్టు 4 నుంచి 7వ తేదీ వరకు జరగనున్న తైక్వాండో క్యాడెట్ పోటీలకు ఇచ్ఛాపురం తైక్వాండో కోచింగ్ సెంటర్ విద్యార్థిని పి.సేవిత ఎన్నికవడంపై కోచ్ దుర్గాప్రసాద్, ఐపీఈటీఏ అధ్యక్షుడు కృష్ణయ్యలు హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు స్టేడియంలో జూలై 28, 29వ తేదీలలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీల్లో ఇచ్ఛాపురం నుంచి ఏడుగురు పాల్గొనగా అందులో పి.సేవిత స్వర్ణ పతకం, ఆర్.కుమార్, ఎస్.శివాణి, జయశ్రీ, పి.సిద్ధులు రజత పతకాలు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను సోమవారం ప్రజాప్రస్థాన విజయవాటిక వద్ద అభినందనలు తెలిపారు.

సేవితకు అభినందనలు

కవిటి: జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు కవిటి మండలం ఆర్.బెలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి పలికల సేవిత ఎంపికవడంతో హెచ్‌ఎం ఎం.లక్ష్మణరావు అభినందించారు. పాఠశాలలో సోమవారం నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలకు ప్రయాణ ఖర్చులు, ఆర్థిక సాయం అందిస్తామని హెచ్‌ఎంతో పాటు అభివృద్ధి కమిటీ ప్రతినిధులు బాసుదేవ్‌రౌళో, మణిచంద్రప్రకాష్, మృత్యుంజయస్వామిలు హామీ ఇచ్చారు.

జిల్లా చెస్ ఎంపిక పోటీలు రేపు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాస్థాయి చెస్ ఎంపిక పోటీలు బుధవారం జరగనున్నాయని శ్రీకాకుళం జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సనపల భీమారావు ఒక ప్రకటనలక్ష తెలిపారు. శ్రీకాకుళం పీఎన్ కాలనీలోని జిల్లా చెస్ అసోసియేషన్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 19 ఏళ్లలోపు వయస్సు కలిగిన బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని స్పష్టం చేశారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరక విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు 97019 59294 నంబరును సంప్రదించాలని కోరారు.

ఆగస్టు.. సంబరాలకు బెస్టు

AUGUST

రాజాం :

ఈ ఆగస్టు నెల పండగలకు బెస్టు మంత్‌గా నిలుస్తోంది. మంగళగౌరీ వ్రతం నుంచి మాతృభాషా దినోత్సవం వరకు పలు విశిష్ట పండుగలకు ఈ నెల వేదిక కానుంది. సాధారణంగా ఈనెల లోనే నదులు పరవళ్లు తొక్కుతాయి. నాగావళి, వంశధార జలకళను సంతరించుకుంటాయి. సాగునీటి ప్రాజెక్ట్‌లు నీటితో తొణికిసలాడుతాయి. ఖరీఫ్ పనులు ప్రారంభమవుతాయి. వర్షాల ఆగమనం మొదలవుతుంది. దీనికి తోడు మంగళగౌరీ వ్రతం నుంచి వినాయక చవితి, శ్రీకృష్ణుని జన్మాష్టమి, రాఖీ పండగ, సిరులను ప్రసాదించే వరలక్ష్మీ వ్రతం ఇలా ఎన్నో విశిష్టతలు ఈ నెల లోనే ఉన్నాయి.

1 మంగళ గౌరీ వ్రతం..



శ్రావణ శుద్ధ పాడ్యమి నుంచి అమావాస్య వరకు గల నెల రోజుల్లో ప్రతి మంగళవారం మహిళలు మంగళ గౌరి వ్రతాన్ని ఆచరిస్తారు. తొలి మంగళవారం ఈ ఏడాది ఆగస్టు నెలలో రావడం విశేషం. విధిగానూ, ప్రాధాన్యపరంగానూ ఈ మంగళవారానికి విశిష్టత ఉంది. ముత్తైదువులు, యువతుల పూజా కార్యక్రమాల్లో నిమగ్నమవుతారు. అష్టలక్ష్మి పూజ చేసి, గింజధాన్యాలైన శనగలను ప్రసాదంగా అందజేయడం ఆనవాయితీ. పసుపు కుంకుమ చల్లగా ఉండాలని నోములు నోచుకుంటారు.

4 వరలక్ష్మీ వ్రతం..

ఈ నెలలో 4వ తేదీ శుక్రవారం పడుతోంది. శ్రావణ శుక్రవారం కావడం, అందులోనూ రెండో శుక్రవారం కావడం విశేషం. ఈ శుక్రవారం మహిళలు పుణ్యస్నానమాచరించి, సంప్రదాయ దుస్తులు ధరించి శాస్త్రయుక్తంగా పూజా క్రతువులు చేస్తారు. దేవాలయాల్లో పూజలు చేయడంతో పాటు వరలక్ష్మీ వ్రతాలు చేసి ప్రసాదాలు పంచిపెడతారు. నియమనిష్టలతో ఉండి దేవతామూర్తుల ఆశీస్సులు పొందుతారు.

7 రాఖీ పౌర్ణమి..



ఈ నెలలో 7వ తేదీన రాఖీ పండగ వస్తుంది. మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్న తరుణంలో రాఖీ పౌర్ణమి ఎంతో విశిష్టంగా మారింది. అన్నాచెల్లెళ్ల అనుబంధాలకు, ప్రేమ బంధానికి ఈ పండుగ ప్రతీతి. ఈ ఏడాది ఆగస్టు నెలలో అన్ని పండగలతో పాటు ఈ పండగ కూడా వచ్చి నెలను ఆనందంలో ముంచెత్తనుంది.

21 పోలాల అమావాస్య

శ్రావణ మాసంలో అమావాస్య రోజున చేసే పండగ (ఈ ఏడాది ఆగస్టు 21న) పోలాల అమావాస్య. పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేస్తారు. అమ్మవారికి ప్రతీకగా కందమొక్కకు పూజ చేసి మెడలో పసుపుకొమ్ము ధరించడంతో సర్వ సౌభాగ్యాలు కలుగుతాయన్నది నమ్మకం. తొమ్మిది రకాల కూరగాయలతో పులుసు వండుకుని భోజనం చేస్తారు. పనస ఆకులో ఇండ్లీ పిండిని వేసి ఆవిరి కుడుముగా చేసి తినడం పలు ప్రాంతాల్లో ఆచారంగా ఉంది. ఎక్కువగా చేనేత కార్మికులు ఈ పండగను జరుపుకుంటారు. మహిళలకు గర్భస్రావం జరుగకుండా ఉండేందుకు ఈ పండగ ద్వారా పౌష్టికాహారాన్ని తినిపిస్తారు.

14 శ్రీకృష్ణ జన్మాష్టమి..



ఆగస్టు 14న శ్రీకృష్ణుని జన్మాష్టమి రానుంది. ఆధునికత పెరుగుతున్నప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ పండగ విశేషంగా జరుపుకోనున్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడిప్పుడే ఈ పండగ ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది. ఉట్టికొట్టే ఉత్సవం ఒక క్రీడ కావడంతో అన్ని పాఠశాలల్లోని విద్యార్థులు ఈ పండగకు సమయాత్తం అవుతుంటారు. ఈ పండగలో ఒక్క ఆధ్యాత్మికతే కాకుండా ఉల్లాసం, వినోదం రంగరించి ఉండడం విశేషం. ఉట్టిలో అమర్చిన పుణ్యప్రసాదాన్ని వ్యవసాయ క్షేత్రాల్లో జల్లితే పంటలు బాగా పండుతాయనేది ప్రజలు నమ్మకం.

15 పంద్రాగస్టు వేడుక



ఎప్పుడూ ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవమే ప్రత్యేకం. ఈ నెలలో ఎన్ని పండుగలు వచ్చినా ఆగస్టు 15న నాడు పిల్లల నుంచి పెద్దల వరకు అంతా జాతీయ భావంతో ఉప్పొంగుతారు. కుల, మత, జాతి, ప్రాంతీయ భేదాలను పక్కన పెట్టి ఉత్సవంలో పాల్గొంటారు.

25 వినాయక చవితి..



భాద్రపద శుద్ధ చవితి రోజున వినాయక చవితిని (ఈ ఏడాది ఆగస్టు 25న వచ్చింది) జరుపుకుంటారు. ఈ ఏడాది ఆగస్టు నెలలో ఈ పండగ ముందుగానే వచ్చి సంబరాలు తెస్తోంది. ఈ పండగ నుంచి వరుసగా పెద్ద పండగలు వస్తాయి.

29 తెలుగు భాషా దినోత్సవం..



తెలుగు భాషకు వేయి సంవత్సరాలకు పైబడి చరిత్ర ఉంది. ఈ మాతృభాషా దినోత్సవాన్ని ఆగస్టు 29న నిర్వహిస్తారు. ఈ నెలలో అన్ని పండగలతో ఈ పండగ కూడా చెప్పుకోదగినదే. జన్మనిచ్చిన స్త్రీ మూర్తిని అమ్మ అన్ని పిలవడంతో ఉన్న తియ్యదనం మామ్ అని పిలవడంలో కనిపించదు. ఫ్యాషన్ కోసమో, పొదుగురి మెప్పు కోసమో ఆంగ్లంలో మాట్లాడడం సరికాదని గుర్తు చేసేందుకు ఈ తెలుగు భాషా దినోత్సవం నిర్వహించనున్నారు.

అప్పటి వరకు సాధారణ చెరువు అపురూప ముహూర్తంలో పుణ్య తీర్థంలా మారింది. మధుకేశ్వరుని నివాసం పవిత్ర క్షేత్రంలా పరిఢవిల్లింది. అష్టతీర్థ రాజమహాయోగ క్రతువులో భాగంగా మొదటి రోజు బిందు తీర్థం భక్తుల పవిత్ర స్నానాలకు వేదికగా నిలిచింది. ఈ స్నానాలతో శ్రీముఖలింగ క్షేత్ర పవిత్రత మరోమారు లోకానికి తెలిసింది. రాజమహాయోగ క్రతువు మొదటి రోజున భక్తులు బిందు తీర్థంలో స్నానాలాచరించి ముఖలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. - జలుమూరు





పద్మనాభ కొండపైకి స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు

ఊరు క్షేత్రమాయె..
నీరు తీర్థమాయె..!



తీర్థఘాట్‌ల వద్ద పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులు



పదిహేడేళ్ల తర్వాత ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో మహాపుణ్యక్రతువు సోమవారం ప్రారంభమైంది. శుద్ధ అష్టమి స్వాతి నక్షత్ర ముహూర్తంలో అష్టతీర్థ రాజ మహాయోగాన్ని సోమవారం వేకువజామున ఐదు గంటలకు గణపతి పూజతో ప్రారంభించారు. పవిత్ర వంశధార జలంతో కలశారాధన, పుణ్యాహావచనం, మండపారాధన పూజలు నిర్వహించి తీర్థ స్నానాలకు అనుమతి ఇచ్చారు. ఈ అష్ట తీర్థ కలశాలను ఇతర తీర్థాల్లోనూ కలిపారు. స్థానిక ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి దంపతులు, ఆలయ పాలక మండలి అధ్యక్షులు బలరాం ఈఓ వీవీఎస్ నారయణలు పుణ్యస్నానాలు చేశారు. అలాగే దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.శ్యామలాదేవి తీర్థ స్నానాలను పరిశీలించారు. ఉదయం ఆరు గంటల నుంచి ప్రారంభమైన పుణ్యస్నానాలు తొమ్మిది గంటల వరకు ఉద్ధృతంగా జరిగాయి. మళ్లీ 11 గంటల తర్వాత భక్తుల రద్దీ కనిపించింది. కరకవలస, నగిరికటకాం, అచ్చుతాపురం, మర్రివలస, అక్కరాపల్లి, కిట్టలపాడు, డప్పాడ తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. పక్క మండలాలతోపాటు ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు పుణ్య స్నానాలకు వచ్చారు. తీర్థంలో స్నానాలు చేసిన భక్తులు శ్రీముఖలింగేశ్వరునికి క్షేత్ర పాలకుడుగా వ్యవహరిస్తున్న పద్మనాభ గిరిపై ఉన్న కృష్ణార్జునులను దర్శించుకున్నారు.

కొండపైకి వెళ్లలేని వృద్ధులు మెట్ల వద్ద కొబ్బరి కాయకొట్టి పూజలు నిర్వహించారు. వీటితోపాటు ప్రధాన ఆలయం, వారాహి అమ్మవారితోపాటు పరిసర భీమేశ్వర, సోమేశ్వర ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు. తీర్థాల వద్ద జంగమదేవరల హడావుడి కనిపించింది.



పద్మనాభ గిరి మెట్ల వద్ద తులసికోటకు పూజలు చేస్తున్న మహిళలు

- శ్రీముఖలింగంలో మహాపుణ్యక్రతువు
- అష్టతీర్థ రాజమహాయోగంలో ప్రారంభమైన బిందుతీర్థ పుణ్యస్నానాలు
- శ్రావణమాసం శుద్ధ అష్టమి ఘడియలతో ప్రారంభం
- డీఎస్పీ భార్గవ రావు నాయుడు ఆధ్వర్యంలో 100 మందితో బందోబస్తు
- మరుగుదొడ్ల ఏర్పాటుపై అసంతృప్తి

వంద మందితో బందోబస్తు



జంగమదేవరల దీవెనలు

శ్రీముఖలింగం ఉత్సవాలకు ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్ఐలతోపాటు హెచ్‌సీలు, కానిస్టేబుళ్లు మొత్తం వంద మంది వరకు బందోబస్తులో పాల్గొంటున్నారని డీఎస్పీ కె.భార్గవరావునాయుడు తెలిపారు. అలాగే స్నాన ఘాట్‌లు, వంశధార నది వద్ద ఎన్‌సీసీతోపాటు గజ ఈతగాళ్లను 40 మంది వరకు నియమించామన్నారు.

మరుగుదొడ్ల ఏర్పాటుపై అసంతృప్తి

బిందు తీర్థం ఘాట్ వద్ద మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు అవస్థలు పడ్డారు. వీటిని గమనించిన తహసీల్దార్ ప్రవల్లిక ప్రియ వెంటనే దేవాదాయ శాఖ, నిర్వాహకులతో మాట్లాడి పెద్ద పరదాలు కట్టించారు. అలాగే తాత్కాలిక మరుగుదొడ్డిలో నీరు పెట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అప్పటికే 11 గంటలు దాటుతున్నా సంబంధిత గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ రాలేదు. కొద్ది సమయం తర్వాత అక్కడకు వచ్చిన ఏఈని మరుగుదొడ్డి నిర్వహణపై ప్రశ్నించారు. వీటితోపాటు రెండో రోజు స్నానాలు జరగాల్సిన గయా తీర్థం వద్ద మరుగుదొడ్డి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అయితే ఇప్పటికిప్పుడు చేయలేమని ఏఈ మౌనిక తహసీల్దార్‌కు బదులిచ్చారు. ఇరవై రోజులుగా పనులు చేస్తున్నారు కదా అని అన్న తహసీల్దార్ దీనిపై కలెక్టర్‌కు నివేదిక అందిస్తానని తెలిపారు.

నా జన్మధన్యం



మాది గుంటూరు. శ్రీముఖలింగేశ్వరుడు మహిమాన్వితుడు అని పలు పురాణాల్లో చదివాను. పుట్టిన నుంచి మేము శివభక్తులం. ఎన్నో శివాలయాలు, జ్యోతిర్లింగాలు దర్శనాలు చేసుకున్నాం. గత పదేళ్లుగా శ్రీముఖలింగేశ్వరుడిని దర్శించుకుందామని అనుకుంటున్నాను. ఇటీవల 'సాక్షి' పుణ్యతీర్థంలో స్వామివారి కోసం ప్రచురణ అయిన కథనం చదివాం. తీర్థాల్లో స్నానాలు చేయాలని కుటుంబంతో వచ్చాము. – కొల్ల విష్ణుమ్మ, శివ భక్తురాలు గుంటూరు

ఇది రెండోసారి



స్వామివారి తీర్థ స్నానాలు చేయడం ఇది రెండోసారి. పుణ్యస్నానంతోపాటు పరమేశ్వరుని దర్శనం అయింది. ఏర్పాట్లు కొంత బాగున్నా మహిళలకు మరుగు సమస్య ఉంది. వీటిని పరిష్కరిస్తే బాగుంటుంది.

– చిన్నిమ్మి, స్థానిక భక్తురాలు

20 మందితో వచ్చాం

తరుచూ సాక్షిలో వస్తున్న పుణ్యతీర్థం భక్తి కథనాలు చదువుతాం. ప్రధానంగా శ్రీముఖలింగేశ్వరుని దర్శనం 'సాక్షి' వల్ల కలిగింది. తీర్థ స్నానాలు, స్వామి వారి దర్శనం, ఇతర ఆలయాలు, శివుని విగ్రహాలు చాలా బాగున్నాయి.

– కె.శశికుమార్, రమణమ్మ, గుంటూరు జిల్లా

'అష్ట తీర్థాల్లో' అపశ్రుతి



విద్యుత్ షాక్‌కు గురైన చిన్నారి రాహుల్

జలుమూరు: శ్రీముఖలింగం అష్ట తీర్థ రాజమహాయోగంలో సోమవారం బిందు తీర్థం స్నానాల అనంతరం అల్లాడ గ్రామానికి చెందిన రత్నాల రాహుల్ అనే ఐదేళ్ల చిన్నారి విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. బిందు తీర్థంలో తన తల్లిదండ్రులు స్రవంతి, గణపతితో స్నానం చేసిన రాహుల్ అక్కడ సమీపంలో ఉన్న అనుపురం గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లాడు. అక్కడ దుస్తులు మార్చుకుని పద్మనాభ కొండపై ఉన్న కృష్ణార్జునులను దర్శించుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో డాబా పైకి వెళ్లి దుస్తులు మార్చుకుంటూ విద్యుత్ వైరును పట్టుకున్నాడు. అది సర్వీసు వైరు కావడంతో షాక్ కొట్టింది. అక్కడే ఉన్న తల్లి బిడ్డను చూసి స్విచ్ ఆపమని గట్టిగా కేకలు వేసింది.

ఇంటి గడప కిందన ఉన్న తండ్రి గణపతి మెయిన్ స్విచ్ ఆపి కర్రతో వైర్లను గట్టిగా కొట్టాడు. దీంతో వైర్లకు ఉన్న రాహుల్ చేయి విడిచిపెట్టడం జరిగి పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత ఇంటి ముఖం పట్టారు.